## కెసిఆర్ నగర్ డబుల్ బెడ్ రూం కాలనీకి ప్రత్యేక సబ్ స్టేషన్

### ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

సిద్దిపేట నర్సాపూర్ పరిధిలో పట్టణ నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూం కెసిఆర్ నగర్‌లో ప్రత్యేక 33/11 కెవి విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయడానికి రూ.8 కోట్ల నిధులు మంజూరు వచ్చినట్లు ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు తెలిపారు. అదివారం ఆయన మాట్లాడుతూ కెసిఆర్ నగర్‌లో పేదల కోసం 2500 మంది కుటుంబాలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. కాలనీలో నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి రూ.8 కోట్లతో ప్రత్యేకంగా సబ్ స్టేషన్ నిర్మించడం జరుగుతుందన్నారు. సబ్ స్టేషన్ నిర్మాణంతో కెసిఆర్ నగర్‌తో పాటు కొన్ని ప్రాంతాలకు కూడా మేలు జరుగుతుందని వివరించారు. రాబోయే రోజుల్లో మరో వెయ్యి ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. భవిష్యత్‌లో కెసిఆర్ నగర్‌కు మరింత అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి హరీష్‌రావు వివరించారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## అమ్మ నామస్మరణతో మార్మోగిన వనదుర్గా భవానిమాత ఆలయం

### ఆలయం ఎదుట తగ్గిన మంజీరా ఉధృతి

**పాపన్నపేట, జులై 31, ప్రభాతవార్త:**

పవిత్ర పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయంలో ఆదివారం భక్తుల నామస్మరణతో మార్మోగింది. ఆదివారం సెలవు రోజు, శ్రావణ మాసం కావడంతో పరిసర గ్రామాలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం అమ్మవారిని రాజగోపురంలో ఉత్సవ విగ్రహానికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయం ముందర ఉధృతంగా ప్రవహించిన మంజీర ప్రవాహం కొంత వరకు తగ్గినా ముందు జాగ్రత్తలలో భాగంగా అమ్మవారి పూజా కార్యక్రమాలు రాజగోపురంలోనే నిర్వహించారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు అమ్మవారి దర్శనానికి ఇబ్బందులు ఎదురుకాకుండా ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్, ఆలయ ఇఒ సార శ్రీనివాస్, ఆలయ కమిటి బాధ్యులు, ఆలయ సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ విజయ్‌కుమార్ ఆలయ పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు



జండా ఊపి బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న శంకర్‌పాటిల్

## ఆర్‌బిడి మండల కమిటీ ప్రమాణస్వీకారం

### -ముంగి నుంచి బైక్ ర్యాలీ.. న్యాల్‌కల్‌లో అన్నదానం

**న్యాల్‌కల్, జులై 31, ప్రభాతవార్త:** నూతనంగా ఆయా గ్రామాల్లో ఎన్నికైన రాష్ట్రీయ బసవదళ్(ఆర్‌బిడి) కమిటీ బాధ్యులు ఆదివారం బసవేశ్వరుడి సాక్షిగా ప్రమాణ స్వీకారం చేశారు. మండలంలోని ముంగి గ్రామం నుంచి న్యాల్‌కల్‌వరకు బసవ భక్తులు నిర్వహించిన బైక్ ర్యాలీని రాష్ట్రయ బసవదళ్ రాష్ట్ర అధ్యక్షులు శంకర్‌పాటిల్ జండా ఊరి ప్రారంభించారు. న్యాల్‌కల్‌లోని శ్రీమహాత్మా బసవేశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నియమితులైన కమిటీ మండల, గ్రామ కమిటీ బాధ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. లింగాయత్‌లు అన్ని రంగాల్లో ముందుండాల్సిన అవసరం ఉందని శంకర్‌పాటిల్ సూచించారు. ఐకమత్యంలో లింగాయత్‌లు కలిసికట్టుగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్రీయ బసవ దళ్ జిల్లా యూత్ అధ్యక్షులు ఆనంద్‌ఈశ్వర్, న్యాల్‌కల్ సర్పంచ్ మఠం శివశంకరయ్యస్వామి, న్యాల్‌కల్ మండల లింగాయత్ సమాజ్ గౌరవ అధ్యక్షులు గార్లపల్లి శివరాజ్, కమిటి బాధ్యులు హోతి నాగిశెట్టి, పడకంటి శాంతయ్య, శివకుమార్ స్వామి, హోతి సిద్దన్న, ఆయా గ్రామాల లింగాయత్‌లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన బసవ భక్తులకు న్యాల్‌కల్ కమిటి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

## ఆర్యవైశ్య మహిళా సంఘం ప్రమాణ స్వీకారం



ప్రమాణ స్వీకారం చేస్తున్న ఆర్యవైశ్య మహిళా సంఘం కార్యవర్గం

**జహీరాబాద్, జులై 31, ప్రభాతవార్త:** సామాజిక సేవతోనే సంఘాలకు గుర్తింపు వస్తుందని ఆర్యవైశ్య సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు పురం రజిని అన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రీవాసవి కళ్యాణ మండపంలో జహీరాబాద్ పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రజిని మాట్లాడుతూ మహిళలు ఇంటి, వ్యాపార పనులే కాకుండా సంఘం చేపట్టే సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. మహిళలు రాణించడానికి కుటుంబ సభ్యుల సహకారం అవసరమన్నారు. వ్యాపార వేత్త అల్లాడి వీరేశం మాట్లాడుతూ కొత్తగా నియామకమైన కమిటీ బాధ్యులు పాత కమిటి బాధ్యుతల సలహాలు, సూచనలతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజగోపాల్, ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్, కోశాధికారి అల్లాడి క్రిష్ణ, గ్రేన్ ఆండ్ సీడ్స్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కల్వ చంద్రశేఖర్, కొబ్బాజి వీరేశలింగం, మాజీ ఎంపిడిఓ పాండయ్య, శ్రీనివాస్ గుప్తా, మహిళా సంఘం జిల్లా కోశాధికారి గజవాడ మంజుల పాల్గొన్నారు. అంతకుముందు జహీరాబాద్ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలిగా మారం వార్ కల్పన, కార్యదర్శిగా మ్యాడం పద్మ, కోశాధికారిగా బెజుగం సుప్రియ, కమిటీ బాధ్యులు ప్రమాణం చేశారు.

## 31వ తేదీ వచ్చినా బ్యాంకులో పడని 'ఆసరా' డబ్బులు

### -డిసిసి అధ్యక్షుడు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, జులై 31 ప్రభాతవార్త:**

వృద్ధులు, వితంతువులు, వికలాంగులు నిత్యం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఆసరా ఫించన్ల కోసం ఎదురు చూస్తున్నారని, తక్షణమే ఆసరా ఫించన్లు ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా ఫించన్ దారులకు ఫించన్లు ఇవ్వకుండా రాష్ట్ర బడ్జెట్ దుబారా ఖర్చులతో రాష్ట్రం దివాలా తీసిందన్నారు. పంజాబ్ రైతులకు వందల కోట్లు, జాతీయ నేత కావడానికి ఇతర రాష్ట్రాల్లో ప్రచారం కోసం వందల కోట్లు, రైతుబంధు పేరుతో వందల ఎకరాల భూములు ఉన్న భూస్వాములకు వేలకోట్లు ఖర్చుచేస్తున్నారన్నారు. ఎవరికి ఉపయోగపడని కాళేశ్వరంతో లక్ష కోట్లు నీట మునిగాయన్నారు. వికలాంగులు, వితంతువులు రెండు వేల ఫించన్ కోసం ఎదురు చూపులు చూస్తున్నా, ఈ ప్రభుత్వం పట్టించుకోక పోవడం పేదల పక్షాన లేదు అనడానికి నిదర్శనం ఇదే అన్నారు. తక్షణమే ఆసరా ఫింన్లు ఇవ్వకుంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

## శ్రీ విద్యాసరస్వతీ క్షేత్రంలో శ్రావణమాసం సందడి

**వర్గల్, జులై 31 (ప్రభాతవార్త):**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వర్గల్ శ్రీ విద్యాసరస్వతీ శనైశ్చరాలయంలో శ్రావణమాసం పురస్కరించుకొని ఆదివారం భక్తులతో సందడి నెలకొంది. ఆలయ వ్యవస్థాపక చైర్మన్ యాయవరం చంద్రశేఖరశర్మ సిద్ధాంతి ఆధ్వర్యంలో అమ్మవారికి విశేష అలంకరణ, పంచామృతాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖరశర్మసిద్ధాంతి మాట్లాడుతూ ప్రతియేటా అమ్మవారిని దర్శించుకోవడానికి రాష్ట్రంలోని నలుమూలల నుండి భక్తులు రావడం జరుగుతుందన్నారు. శ్రావణమాసం, ఆదివారం సెలవు రోజు కావడంతో ఆలయానికి వచ్చిన భక్తులు తమ చిన్నారులకు పెద్దసంఖ్యలో అక్షర స్వీకారాలు చేయించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు, వేదపండితులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న తల్లిదండ్రులు (ఇన్‌సెట్‌లో ప్రత్యేక అలంకరణలో శ్రీవిద్యాసరస్వతీ అమ్మవారు)



ట్రయల్‌రన్‌ను ప్రారంభిస్తున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్, ప్రాజెక్టులోని గోదావరి జలాలు

# గౌరవెల్లిని ముద్దాడిన గోదావరి జలాలు

### హుస్నాబాద్ ప్రజల చిరకాలవాంఛ నెరవేరింది... లక్షా ఆరువేల ఎకరాలకు సాగునీరు.. ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్

**హుస్నాబాద్/అక్కన్నపేట, జులై31,ప్రభాతవార్త**

అనేక ఆటుపోట్లు, లాఠీచార్జీలు, ధర్నా, రాస్తా రోకోలు, వంటావార్పు తదితర పోరాటాలతో ఇంత కాలం అట్టుడికిన గౌరవెల్లి ప్రాజెక్టులోకి ఎట్టకేలకు నీరు చేరి జలకళతో కలకలలాడింది.ఆదివారం హుస్నాబాద్ శాసనసభ్యులు వొడితెల సతీష్‌కుమార్ ఎవరికి ప్రకటిచకుండా భూ నిర్వాసితులకు ఎలాంటి సమాచారం లేకుండా హఠాత్తుగా గౌరవెల్లి ప్రాజెక్టు పంప్‌హౌస్‌కు చేరుకుని ట్రయల్‌రన్ నిర్వహించారు. గౌరవెల్లిని గోదావరి తల్లి ఆదివారం ముద్దాడటంతో దశాబ్దాల కల మెట్టప్రాంతం రైతాంగంలో తొణికిసలాడింది. రానున్న కాలంలో లక్ష ఆరువేల ఎకరాలకు సాగునీరు అందించనున్నట్లు శాసనసభ్యులు సతీష్‌కుమార్ వెల్లడించారు. ప్రాజెక్టులో గౌరవెనికి 365 రోజులు నీటిని ఎత్తిపోయనున్నల్లు చెప్పారు. దేశంలోనే గౌరవెల్లి ప్రాజెక్టు అత్యంత ఎత్తుకు ఎక్కువ నీటినిపోసే సామర్థ్యం కలిగిందని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి ఇక్కడి ప్రజలకు ఇచ్చిన మాటకు అనుగుణంగా ప్రాజెక్టును పూర్తి చేసి ఇక్కడి ప్రజల కల నెరవేర్చాడన్నారు. నెల రోజుల్లోగా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేసును పరిష్కరిస్తామని సతీష్‌కుమార్ చెప్పారు. గౌరవెల్లి ప్రాజెక్టులో మూడు బాహుబలి మోటార్లు బిగించడం జరిగిందని చెప్పారు. కాళేశ్వరంలోని లక్ష్మీపూర్ పంప్‌హౌజ్ కంటే ఎత్తయిన 126 మీటర్ల ఎత్తులోకి నీటిని పంపింగ్ చేస్తుందని చెప్పారు. ఈ సందర్భంగా సతీష్‌కుమార్ రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు, మంత్రి హరీష్‌రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినిపల్లి వినోద్‌రావులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయంలో ప్రతిపక్షాల కుట్ర విపరీతంగా ఉందని ఇక్కడి ప్రాంతవాసులకు నీటిని అందించకుండా ఎంతో కుట్ర చేశారని వారు ఎంత అడ్డుకున్నా ప్రభుత్వం భయపడి ఊరుకోదని స్పష్టం చేశారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి కింద 98శాతం నిర్వాసితులకు పరిహారం అందించడం జరిగిందని చెబుతూ కేవలం 84 ఎకరాలభూ సేకరణ మాత్రమే మిగిలి ఉందని సతీష్‌కుమార్ చెప్పారు. రైతాంగాన్ని తప్పుదారి పట్టించే కుట్రలు చేయవద్దని రాజకీయ పక్షాలకు సతీష్‌కుమార్ సూచించారు. వారి పబ్బం గడుపుకునేందుకు ఈ కుట్రలు చేస్తున్నారని మండిపడ్డారు.

**ట్రయల్‌రన్ విజయయాత్ర సంబరాలు...**

గౌరవెల్లి ప్రాజెక్టు ట్రయల్‌రన్ ఆదివారం చేయడంతో హుస్నాబాద్‌లో సంబరాలు మిన్నంటాయి. పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. బాణాసంచాలు కాల్చి సంబరాలు చేసుకున్నారు.

**యంత్రాల కోసం నిర్వాసితులను కడతేరుస్తారా ..?!**

యంత్రాల పనితీరును తెల్సుకోడానికి ట్రయల్ రన్ నిర్వహించి ఎన్నో పోరాలు దీక్షలు చేసి పరిహారం కోసం అల్లాడుతున్న నిర్వాసిత రైతాంగాన్ని కడతేరుస్తారా అంటూ ఈనాటి ట్రయల్‌రన్‌పై నిర్వాసిత రైతు గుడాటిపల్లి గ్రామ సర్పంచ్ బద్దం రాజారెడ్డి నిరసన వ్యక్తం చేసారు.ఇది ప్రభుత్వానికి సబబుగా ఉందేమో కానీ ఏ ఒక్క రైతుకు అనుగుణంగా లేదని వాపోయారు,ఈ ట్రయల్‌రన్ సమాచారం మాకు కనీసం చెప్పకుండా రహస్యంగా కానిచ్చేసారని ఆయన చెప్పారు.

# 33 మంది బాల కార్మికులకు విముక్తి

### జిల్లా అదనపు ఎస్పీ బాలస్వామి

**మెదక్ అర్బన్, జులై 31 ప్రభాతవార్త:**

ఆపరేషన్ ముస్కాన్-8 బృందం దాడుల్లో 33 మంది బాల కార్మికులకు విముక్తి లభించిందని, చిన్నారుల మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని జిల్లా అదనపు ఎస్పీ బాలస్వామి అన్నారు. ఆదివారం మెదక్ పట్టణంలోని జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బడికి వెళ్లాల్సిన బాలలు కష్టతరమైన పనుల్లో కష్టపడటం సమాజ అభివృద్ధికి ఆటంకం అని, జాతిని సవాలు చేస్తున్న బాల కార్మిక సమస్య ఇంకను కొనసాగుతూనే ఉందని, ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం వివిధ చర్యలు చేపడుతుందన్నారు. దీనిని రూపుమాపేందుకు మెదక్ జిల్లా ఆపరేషన్ ముస్కాన్ పోలీసు బృందం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్‌మెంట్, సఖి సెంటర్, ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్‌మెంట్ వివిధ డిపార్ట్‌మెంట్‌ల అధికారులు సంయుక్తం నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్-8 బృందం దాడుల్లో కిరాణం షాపులు, మెకానిక్ షాపుల్లో, హోటళ్లలో పని చేస్తున్న పిల్లలు, రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలను బాల కార్మికులుగా గుర్తించి 33 మంది బాల బాలికలను పట్టుకుని సంబంధిత అధికారులు ద్వారా వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించామన్నారు. అలాగే బాలలను పనిలో పెట్టుకున్న వారిపై 8 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. చిన్నపిల్లలు వెట్టి చాకిరికి గురి కాకుండా వారి మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. ప్రజలు ఎవరైనా బాల కార్మికులను పనిలో పెట్టుకున్నా, లేక వారితో బలవంతంగా పని చేయించినా, ఒంటరిగా బాధపడుతున్న బాలలను చూసినప్పుడు, ఆశ్రయం అవసరమైన తప్పిపోయిన, వదిలి వేయబడిన బాలలను చూసినప్పుడు, శారీరకంగా, మానసికంగా, లైంగిక దోపిడీ గురవుతున్న బాలలను చూసినప్పుడు, హింసకు, బెదిరింపులకు గరవుతున్న వీధిబాలలను చూసినప్పుడు 1098 లేదా డయల్ 100, 112 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు.

## టి.గురుకుల మైనార్టీ పాఠశాలలో పురుగుల అన్నం

### అస్వస్తతకు గురవుతున్న విద్యార్థులు.. పాఠశాల ఎదుట అందోళన చేసిన తల్లిదండ్రులు

**సిద్దిపేట రూరల్, జులై 31, ప్రభాతవార్త:**

సిద్దిపేట పట్టణ శివారులోని టి.మైనార్టీ గురుకుల పాఠశాలలో గత నెల 26న ఫుడ్ పాయిజన్‌తో 42 మంది విద్యార్థులు అస్వస్తతకు గురైన సంఘటన మరవక ముందే మళీకల అదివారం అదే గురుకుల పాఠశాలలో మరో సంఘటన చోటు చేసుకుంది. తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో అదివారం మధ్యాహ్నం పురుగులతో కూడిన అన్నం తినడంతో విద్యార్థులు అస్వస్తతకు గురైనట్లు తల్లిదండ్రులు అవేదన వ్యక్తం చేశారు. దీంతో తల్లిదండ్రులు ప్రిన్సిపాల్‌ను నిలదీశారు. నాణ్యతలేని అహారం అందించడంతోనే పిల్లలకు ఇరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన అహారం అందించాలని ఉపాధ్యాయులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. పిలల్లలు అస్వస్తతకు గురవుతున్న విషయాన్ని బయటకు పోక్కకుండా ఉపాధ్యాయులు విద్యార్థులను బెదిరింపులకు గురి చేస్తున్నారని పిల్లల తల్లిదండ్రులు వివరించారు. పాఠశాలలో పిల్లలకు నాణ్యమైన అహారం అందించి అనారోగ్యానికి గురికాకుండా తగు చర్యలు తీసుకోవాలని అందోళన చేపట్టారు.

**పాఠశాలను సందర్శించిన అత్తు**

తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో పిల్లలకు పురుగులతో కూడిన అన్నం పెట్టడంతో అస్వస్తతకు గురైన సంఘటన తెలుసుకున్న పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) పాఠశాలకు వెళ్లి విద్యార్థుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. గత నెలలోనే 42 మంది విదా ్యర్థులు ఫుడ్ పాయిజన్‌కు గురైన ప్రజాప్రతినిధులు, అధికారుల్లో ఏమాత్రం చలనం రావడం లేదన్నారు. పిల్లలకు నాణ్యమైన అహారాన్ని అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమవుతుందన్నారు. సిఎం కెసిఆర్ స్వంత జిల్లా మంత్రి హరీష్‌రావు నియోజకవర్గంలో పరిస్థితి ఇలా ఉంటే మిగితా పాఠశాలల్లో పరిస్థితి ఏలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. పిల్లలకు కలుషితమైన అహారాన్ని అందిస్తూ వారి అరోగ్యాలతో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు చెలగాటం అడుతున్నారని మండిపడ్డారు. పాఠశాల తీరు మారకుంటే కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అందోళనలు చేస్తామన్నారు. కాగా ఎఐఎస్ఎఫ్ నాయకులు మన్నె కుమార్ పాఠశాలకు వెళ్లి విద్యార్థుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



పాఠశాలలో పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న పిల్లల తల్లిదండ్రులు, కాంగ్రెస్ పార్టీ నేత అత్తు

# విద్యారంగ పరిరక్షణకు పిఆర్‌టియు కృషి

### ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పిఆర్‌టియు ఎనలేని కృషి చేస్తుందని ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో శనివారం రాత్రి పిఆర్‌టియు ఆధ్వర్యంలో నిర్వహించిన పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. 50 యేండ్లుగా ప్రభుత ్వ విద్యారంగ పరిరక్షణకు, ఉపాధ్యాయ, విద్యార్థుల సంక్షేమానికి పిఅర్‌టియు నిరంతరం కృషి చేస్తుందన్నారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనదని ఉత్తమ పౌరులను తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ఏలాంటి సమస్యలు తలెత్తకుండా తమ వంతు కృషి చేయడం జరుగుతుందని ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ ధ్యేయంగా పిఅర్‌టియు ముందుకు సాగుతుందన్నారు. పుస్తకాలు చదవడం మంచి అలవాటని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఉపయుక్తమైన గ్రంథాలయ పుస్తకాలను అందించడం జరుగుతుందన్నారు. త్వరలోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తామన్నారు. పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, జిల్లా గౌరవాధ్యక్షులు మల్లుగారి ఇంద్రసేనారెడ్డి, జిల్లాశాఖ అధ్యక్షులు అదరాసుపల్లి శశిధర్‌శర్మ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో ఎంఈఓలు, పిఆర్‌టియు రాష్ట్ర, జిల్లా నాయకులు సత్యనారాయణరెడ్డి,రంగనాథస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుదాస్, నరసింహారెడ్డి, ముక్క రమేష్, రామకృష్ణరెడ్డి, అస లక్ష్మణ్, భాస్కర్‌రెడ్డి, సుజాత, పద్మ, రమాదేవి, జయదేవి, మంజుల తదితరులు పాల్గొన్నారు. అనంతరం సిద్దిపేట జిల్లా శాఖలోని అన్ని ఉన్నత పాఠశాలలలో కెజీబీవి పాఠశాలలు, మోడల్ పాఠశాలలకు గ్రంథాలయ పుస్తకాలను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి, శ్రీపాల్‌రెడ్డి, కమలాకర్‌రావు, రామస్వామి, రంగనాథస్వామి, జయపాల్‌రెడ్డి, ముక్క రమేష్ తదితరులు జిల్లా పిఆర్‌టియు అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.




మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి




కండ్లకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిరసన ఎస్ఎఫ్ఐ నాయకులు

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

### -ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగన్

మెదక్ జిల్లాలో ఉన్న (ట్రైబల్ వెల్ఫేర్) గురుకుల హాస్టళ్లలో విద్యార్థులకు వడ్డించే భోజనం దారుణంగా ఉందని, గత ఐదు సంవత్సరాల మెను ప్రకారం వడ్డిస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్ అన్నారు. ఆదివారం మెదక్ సమీకృత హాస్టల్‌ను సందర్శించి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మెస్ ఛార్జీలు, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని విద్యార్థులతో కండ్లకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిరసన చేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ పెరిగన ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచకపోవడతో హాస్టల్ విద్యార్థులకు నాణ్యతతో భోజనం పెట్టడం లేదని వాపోయారు. మెదక్ జిల్లాలో ప్రతి హాస్టల్‌లో చాలా సమస్యలు ఉన్నాయని, ఉదయం, సాయంత్రం విద్యార్థులకు స్నాక్స్ ఇవ్వడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని పెరిగిన ధరలకు అనుగుణంగా ఛార్జీలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీఎం క్యాంప్ ఆఫీస్ ముట్టడి చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ హాస్టల్ కమిటీ అధ్యక్షులు రాజేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విఆర్‌ఏలకు ఇచ్చిన హామీని నెరవేర్చాలి

### -సిఐటియు జిల్లా అధ్యక్షుడు మల్లేశం



మాట్లాడుతున్న మల్లేశం

**నిజాంపేట, జులై 31 ప్రభాతవార్త:** వీఆర్ఏల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మల్లేశం అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద ఏడవ రోజు సమ్మె కార్యక్రమంలో భాగంగా నిరాహార దీక్ష సమ్మెకు సంఘీభావం తెలిపి వంటా వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం వీఆర్ఏల పట్ల నిర్లక్ష్య ధోరణి విడనాడి ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ముఖ్యంగా నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో కొట్లాడి సాధించుకున్న రాష్ట్రంలో వీఆర్ఏల పాత్ర కూడా ఉందని గుర్తు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏల న్యాయమైన డిమాండ్‌లనె నెరవేరుస్తామని చెప్పడం జరిగిందని, కానీ ఇంత వరకు వారి డిమాండ్‌లను పరిష్కరించకుండా వీఆర్ఏల పట్ల నిర్లక్ష్య ధోరణి వ్యవహరించడం విడ్డూరంగా ఉందని తెలిపారు. ముఖ్యంగా చాలీచాలని జీతాలతో రెవెన్యూ వ్యవస్థకు పట్టుకొమ్మల్లాగా ఉన్న వీఆర్ఏల పరిస్థితి దారుణంగా ఉందని, తక్షణమే ఇచ్చిన హామీలనె టీఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకురాలు బాలమణి, వీఆర్ఏల జిల్లా కోశాధికారి బత్తుల బాబు, వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

## బసవేశ్వర ఎత్తిపోతల పనులపై నిరసన వెల్లువ

### -సంఘీభావం ప్రకటించిన ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు



నిరసన వ్యక్తం చేస్తున్న గిరిజనులు

**నాగల్‌గిద్ద, జులై 31, ప్రభాతవార్త:** బసవేశ్వర ఎత్తిపోతల పథకం పనులను నిరసిస్తూ గిరిజనులు ఆదివారం ఆందోళనకు దిగారు. ఎత్తిపోతల పథకంలో తమ భూములు కోల్పోయే అవకాశం ఉందని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని ఇరకపల్లి, సామాన్ నాయకన తండాకు చెందిన గిరిజనులు పథకంలో తమ బతుకులు నీటిపాలవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. పథకాన్ని అధికారులు ఇటీవల సర్వే నిర్వహించగా తమ భూములు కోల్పోవాల్సి వస్తుందని అధికారుల ద్వార తెలుసుకున్నామన్నారు. ఇతరుల కోసం తమ భూములు కోల్పోతే తమ పరిస్థితి ఏమిటని వారు ప్రశ్నించారు. ఆందోళనకు దిగిన గిరిజనులకు ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ప్రకాశ్ రాథోడ్ మద్దతు ప్రకటించారు.

### ఇస్నాపూర్ సాంఘీక సంక్షేమ గురుకుల

## పాఠశాలను మంత్రి ఆకస్మిక తనిఖీ

**పటాన్‌చెరు, జులై 31, ప్రభాతవార్త:** పటాన్‌చెరు మండలంలోని ఇస్నాపూర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలను ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖమంత్రి తన్నీరు హరీష్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. వండిన వంటలను పరిశీలించారు. విద్యార్థినీలతో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంది...? ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా...? అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ చదువుల ఒడిగా గురుకుల పాఠశాలలు నిలిచిపోతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం సన్న బియ్యంతో పౌష్టికాహారం అందిస్తున్నదని, సీఎం కేసీఆర్ విద్య, వైద్యానికి పెద్ద పీఠ వేస్తున్నారని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సంక్షేమ గురుకుల పాఠశాలలను రెట్టింపు చేశామన్నారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని మంత్రి సూచించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అధ్యాపకులకు మంత్రి హరీష్ రావు తెలిపారు.

### ఘనంగా బోనాలు

**మర్కుక్, జులై 31 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో ఆదివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ముందుగా మహంకాళమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్లకు బోనాలు డప్పుచప్పుళ్ళు, పోతరాజు విన్యాసాలు, శివసత్తుల శిగాలు, యువకుల నృత్యాల మధ్య బోనాల ఊరేగింపు ఆలయాల వరకు ఊరేగించి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.



నర్సయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు, టిపియుఎస్ నాయకులు

## ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవం

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 1, ప్రభాతవార్త :** ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమాన్ని డి.ధర్మారం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ సైనికులు శ్రీపిట్ల నర్సయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో ప్రధానోపాధ్యాయలు శేషాద్రి, జిల్లా టిపియుఎస్ అధ్యక్షుడు సాంగని యాదగిరి, మండల టిపియుఎస్ అధ్యక్షుడు మెట్టుశేఖర్, టిపియుఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, రిటైర్డ్ టీచర్ పిట్ల సిద్ధయ్య, ఉపాధ్యాయులు రాజేశ్వర్‌శర్మ, మంజుల పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన క్రీడాకారుల ఎంపిక



ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 1 ప్రభాతవార్త:** మొదటి తెలంగాణ స్టేట్ జావెలిన్ త్రో మెదక్ జిల్లా ఎంపికలో భాగంగా సోమవారం సుమారు 100 మంది అథ్లెటిక్స్ క్రీడాకారులు పాల్గొన్నారు. ఇందులో ప్రతిభ కనబరిచిన 10 మంది క్రీడాకారులను ఎంపిక చేయడం జరిగిందని, వీరు ఈ నెల 7వ తేదీన వరంగల్ జిల్లాలో రాష్ట్రస్థాయిలో జరిగే జావెలిన్ పోటీలలో జిల్లా తరపున పాల్గొంటారని మెదక్ జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషననఅధ్యక్ష, కార్యదర్శులు ఎ.వెంకటరమణ, ఎ.మధుసూదన్ తెలిపారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులు అండర్ 14 విభాగంగా శ్రీనివాస్, దివ్య, అండర్ 16 విభాగంలో దినేష్, శివాని, అండర్ 18విభాగంలో అరవింద్, విజయ, అండర్ 20 విభాగంలో శ్రవణ్ కుమార్, స్వప్న, మెన్ విభాగంలో తేజ, ఉమెన్స్ విభాగంలో స్వప్న తదితరులు ఎంపకయ్యారు. ఈ కార్యక్రమంలో రమేష్, చరణ, చంటి, స్వప్న, పీఈటీలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## లార్వాల నివారణకు చర్యలు : సర్పంచ్

**నిజాంపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:** వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సర్పంచి బుర్ర బాలనర్సవ్వ అన్నారు. సోమవారం మండల పరిధిలోని నందగోకుల్ గ్రామంలో ప్రాణాంతక వ్యాధులు వ్యాప్తి చెందకుండా గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే వారానికి ఒకసారి ఫాగింగ్ చేయడం, మురుగు కాలువల్లో లార్వాల నివారణకు మందు పిచికారీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉన్నచోట యాంటి లార్వా ఆయిల్ బాల్స్ వేయడం జరిగిందని, మురుగు కాలువల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా తరచుగా శుభ్రం చేయించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి భాగ్యలక్ష్మీ, టీఆర్ఎస్ నాయకులు సంతోష్‌గౌడ్, పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం



ఓపెన్ స్కూల్ గోడపత్రికను ఆవిష్కరిస్తున్న ప్రధానోపాధ్యాయులు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:** ఓపెన్ స్కూల్ ద్వారా పదవ, ఇంటర్ చదవాలనుకునే విద్యార్థులకు అడ్మిషన్లు ప్రారంభమైనట్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం ఓ ప్రకటనలో తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓపెన్ స్కూల్ గోడ పత్రికను ఆవిష్కరించారు. చదువుపై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఆగస్టు 14వ తెది లోపు బోనాఫైడ్, కుల ధృవీకరణ, మూడు పాస్‌ఫోటోలను తీసుకోని మీ-సేవ ద్వారా ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోని పాఠశాలలో అందించాలని ఆయన సూచించారు. అదనపు రుసుముతో 31 ఆగస్టు వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

## స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన వారి సేవలు చిరస్మరణీయం



చెన్నాయిపల్లిలో భారతమాత చిత్రపటానికి పూలమాల వేసిన దృశ్యం

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:** దేశ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన మహానుభావుల సేవలు చిరస్మరణీయం అని టీపీయుఎస్ అధ్యక్షుడు కృష్ణగౌడ్ అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఆగస్టు నాటికి 75 వసంతాలు పూర్తి అయిన సందర్భంగా ఎబిఆర్ఎస్‌మ్ ఆదేశాను సారం టిపియుఎస్ ఆధ్వర్యంలో సోమవారం వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో భారతమాత చిత్రపటాన్ని బహుకరించారు. అనంతరం స్వాతంత్ర్యం కోసం అసువులు బాసీన నాయకుల సేవలను ఈ సందర్భంగా వారు గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో టీపీయుఎస్ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి యాదవ్, కార్యవర్గ సభ్యులు గణేష్, సాయిచంద్, మహెష్, రమేష్, రాజు, జిల్లా కార్యదర్శి సభ్యులు స్వామి, సతీష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెట్లు - ప్రగతికి మెట్లు : సర్పంచ్

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:** మనం నాటిన చెట్లు ప్రగతికి మెట్లు ని జంగరాయి సర్పంచి బందెల జ్యోతి అన్నారు. సోమవారం మండల పరిధి జంగారాయి గ్రామంలోని గ్రామస్తులకు మొక్కలను పంపిణి చేశారు. ఆమె మాట్లాడుతూ చెట్లను నాటడం వలన వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని, చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడాలని, మొక్కలే జీవకోటికి ప్రాణాధారం అని అన్నారు. చెట్లను నాటడం వల్ల వచ్చే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకుడు బందెల ప్రభాకర్, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి : ఎంపిపి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలని ఎంపీపీ భాగ్యలక్ష్మిరెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధి జంగరాయి గ్రామంలో మొక్కలను ఆమె పంపిణి చేశారు. ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ వంతుగా మొక్కలను నాటి వాటి సంరక్షణకు పాటుపడాలని అన్నారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామస్తులు తమ ఇంటి పరిసర ప్రాంతాల్లోని ఖాళి స్థలాల్లో మొక్కలను నాటాలని ఆమె పిలుపునిచ్చారు. మొక్కల పెంపకంతోనే మానవ మనుగడ సాధ్యం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

# మెదక్-మీర్జాపల్లి రైల్వే లైన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 1 ప్రభాతవార్త:** మెదక్-మీర్జాపల్లి రైల్వే లైన్‌పై ఎందుకు ముందడుగు పడటం లేదో ప్రజలకు చెప్పాలని, కాంగ్రెస్ హయాంలో మంజూరైన అక్కన్నపేట-మెదక్ రైల్వే లైన్‌పై బీజేపీ, టీఆర్ఎస్‌ల ప్రచారం చేసుకుంటున్నా యని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ 2008 సంవత్సరంలో నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి మెదక్ రైల్వే లైన్ కోసం అయ్యే ఖర్చులో 50 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం ద్వారానే కేంద్రంలో ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అక్కన్నపేటనుండి మెదక్ వరకు రైల్వే లైన్ సర్వే కోసం నిధులు మంజూరు చేసిందన్నారు. ఆతరువాత 2013లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వంలో డా. మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్న సమయంలో నాటి రైల్వే శాఖ మంత్రి మల్లికార్జున్ ఖర్గే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన రైల్వే బడ్జెట్‌లో అక్కన్నపేట నుండి మెదక్ 17 కిలోమీటర్ల రైల్వే లైన్ మంజూరు చేస్తూ నిధులు విడుదల చేయడం జరిగిందన్నారు. ఆ తరువాత కాలక్రమేణా ప్రభుత్వాలు మారడంతో రావాల్సిన నిధులు త్వరితగతిన రాకపోవడం వల్ల రెండు సంవత్సరాల ముందుగా ప్రారంభం కావాల్సిన మెదక్ రైలు రెండు సంవత్సరాల తరువాత నేడు పనులు పూర్తి కావస్తున్నాయన్నారు. మెదక్ రైల్వే లైన్ పరిపూర్ణం కావాలంటే మెదక్ నుండి మీర్జాపల్లి వరకు రైల్వే లైన్ పూర్తి కావాలన్నారు. కొత్త రైల్వేలైన్‌పై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క అడుగు ముందుకు వేయడం లేదన్నారు. ఇప్పుడు పూర్తి కావస్తున్న అక్కన్నపేట-మెదక్ రైల్వే లైన్‌లో టీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు చేసింది గోరంత లేదన్నారు. ఇప్పటికైనా మెదక్-మీర్జాపల్లి రైల్వే లైన్ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# రైల్వే లైన్ తెచ్చింది.. ఇచ్చింది బిజెపి నేతలే

### పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్



మాట్లాడుతున్న శ్రీనివాస్

**మెదక్ రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** రైల్వే తెచ్చింది..ఇచ్చింది బీజేపీనేతలే అని, గతంలో ఎంపీలుగా పనిచేసిన విజయశాంతితో పాటు స్వర్గీయ ఆలె నరేంద్ర, అప్పుడు మంత్రిగా ఉన్న బండారు దత్తాత్రేయ సహకారంతోనే మెదక్‌కు రైలు కూత వినబడిందని, ఈ విషయం తెరాస నేత లతో పాటు ప్రజలందరికీ తెలుసునని బీజేపీ జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అన్నారు. మెదక్ అక్కన్నపేట రైల్వే లైన్ కోసం కేంద్రం 261 కోట్ల నిధుల మంజూరు చేయగా రాష్ట్ర వాటా ఇవ్వడానికి కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వానికి ఎనిమిదేండ్లు పట్టిందని, ఇది మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ తమకు వ్యతిరేకంగా ఉన్న ఎనిమిదేళ్ల కాలాన్ని అనుకూలంగా చూపుతూ తమ కృషి వల్లనే రైల్వే లైన్, రేక్ పాయింట్ వచ్చిందని తెరాస నేతలు చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. తెరాస ప్రభుత్వ ఏం అభివృద్ధి చేయలేకపోయినా గొప్పలు చెప్పుకుంటున్నారని అన్నారు. రైల్వేలైన్‌కు, రేక్ పాయింట్‌కు కృషిచేసిన ప్రధాని మోదీ, దత్తాత్రేయ, విజయశాంతి, నరేంద్రల చిత్రపటాలకు పాలాభిషకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వాట మంజూరు చేయడంలో ఆలస్యం చేయడం వల్లే పది సంవత్సరాలు పట్టిందని, లేకుంటే రెండు సంవత్సరాల్లో పూర్తయ్యేదన్నారు. 2014 వరకే భూసేకరణ జరపాల్సింది పోయి 2016 వరకు భూసేకరణ జరిగిందని, 2019లోనే పూర్తి కావాల్సిన రైల్వే పనులు, ఇప్పటి వరకు పూర్తయ్యాయని, కాంట్రాక్టర్లను బెదిరించడం, కాంట్రాక్ట్ పనుల్లో వాటాల కోసం డిమాండ్ చేయడం తప్ప తెరాస నాయకులు చేసిందేమి లేదని, తెరాస నాయకులు చిత్తశుద్ధితో ఉంటే ప్రధాని మోడీ, రైల్వే మంత్రిల ఫోటోలు ప్రోటోకాల్ ప్రకారం వాడలేదని, ఒక్కసారి కూడా తమ ప్రసంగాలలో వారి కృతజ్ఞతలు తెలిపినట్లు వినిపించలేదన్నారు. బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ఖచ్చితంగా వస్తుందని, అప్పుడు రైల్వే లైన్‌ను మెదక్-మీర్జాపల్లి, మెదక్-పటాన్‌చెరుల వరకు పొడగిస్తామన్నారు. ఈ విషయంలో రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిల సహకారంతో మెదక్‌లో టెర్మినల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శులు నల్లాల విజయ్, భానప్పగారి సుధాకర్‌రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షురాలు బెండె వీణ, జిల్లా యువత అధ్యక్షులు ఉదయ్ కిరణ్, మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, ఓబీసీ నాయకులు శివ, మెదక్, పాపన్నపేట మండలాల అధ్యక్షులు ఆకుల ప్రభాకర్, వడ్ల సంతోష్‌చారి, మహిళా నాయకులు అశ్విణి, నాయకులు ఎంఎల్ఎన్‌రెడ్డి, శ్రీపాల్ తదితరులు పాల్గొన్నారు.



గంధ్రాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

## గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

### మంత్రి హరీష్‌రావు

**మెదక్ రూరల్, ఆగస్టు 1 ప్రభాతవార్త:** గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావు అన్నారు. సోమవారం మెదక్ పట్టణంలోని ఫైర్ స్టేషన్ వద్ద 2.50 కోట్లతో నిర్మించనున్న జిల్లా గ్రంథాలయానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం అందరికీ పుస్తకాలు అందుబాటులో ఉండే విధంగా గ్రంథాలయాలను ఏర్పాటు చేస్తుందని అన్నారు. ప్రజలు, విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకోవాలని, ఇప్పుడు గ్రంథాలయాలను ఆధునీకరణతో ప్రారంభిస్తున్నామని, విద్యార్థులు సెల్‌ఫోన్‌లలో మునిగి తేలకుండా గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాల ద్వారా శాశ్వత విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చని, సెల్‌ఫోన్‌ల ద్వారా వచ్చే జ్ఞానం ఎంతో కొంత ఉపయోగం ఉన్నప్పటికీ గ్రంథాలయాల ద్వారా అధిక విజ్ఞానాన్ని సంపాదించుకోవచ్చన్నారు. అనంతరం సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ హేమలత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్‌రెడ్డి, మదన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు సుభాష్‌రెడ్డి, యాదవరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ లావణ్యరెడ్డి, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి వంశీకృష్ణ, లైబ్రేరియన్లు నరేందర్‌రెడ్డి, శంకర్, యాదగిరి, గణేష్, లక్ష్మయ్య, స్వామి, మురళి, అర్చన, సుజాత, శ్రీనివాస్, డైరెక్టర్లు పుట్టి విజయలక్ష్మీ, సిద్ధిరాములు, అనూష, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఈ మన్సూర్ అలీ, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## గోవాలో క్యాసినోను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలి

### ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త

**నర్సాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం గోవాలోని క్యాసినోను వెంటనే రద్దు చేయాలని ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు పైడి శ్రీధర్‌గుప్త డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ గోవాలోని క్యాసినోలో యాజమాన్యం పెడుతున్న వివిధ రకాల వంటకాలను భుజిస్తు మత్తు పదార్థాలను సేవిస్తు ఎంతో మంది పేకాట ఆడుతూ డబ్బులు పోగొట్టుకొని తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని పేర్కొన్నారు. దీనివల్ల వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రానికి చెందిన ఎంతోమంది గోవాకు వెళ్లి క్యాసినోలో పేకాట ఆడి డబ్బులు పోగొట్టుకుంటూ దివాళ తీస్తున్నారని చెప్పారు. గోవాను కేవలం పర్యాటక ప్రాంతంగానే కొనసాగించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి గోవాలోని క్యాసినోను రద్దు చేయాలని కోరారు. క్యాసినోను రద్దు చేసినట్లైతే లక్షలాది మంది జీవితాలను కాపాడిన వారవుతారని ఆయన సూచించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు

**నర్సాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుజాల్‌పూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని అర్జుతండాకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాకేశ్, హలావత్ కిషన్ స్నేహితులతో కలిసి కాళేశ్వరం ప్రాజెక్ట్ కాలువలో ఈత కొట్ట డానికి వెళ్లి ప్రమాదవశాత్తున మునిగి మృతి చెందారు. విద్యార్థుల కుటంబాలను, లింగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని జగ్యా తండాలో ఇటీవల పాము కాటుకు గురై మృతిచెందిన సువాలీ కుటుంబాన్ని సోమవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఆ కుటుంబీకులకు మనోధైర్యం కల్పించాలని ఆ భగవంతుడిని వేడుకున్నారు. కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి,నాయకులు సోమన్నగారి లక్ష్మి రవిందర్‌రెడ్డి, టిపిసిసి మైనార్టీకార్యదర్శి హకీమ్, ఎంపిపి జ్యోతి సురేష్‌నాయక్ మాజి జడ్‌పిటీసీ శ్రీనివాస్‌గుప్త, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రియాజ్, ఉపాధ్యక్షులు మణిదీప్, ఆనంద్‌కుమార్, ప్రసాద్, అనిల్ పరామర్శించారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

**నర్సాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండలపరిధిలోని తుజాల్‌పూర్ గ్రామ పంచాయతీలోని అర్జు తండాకు చెందిన ఇద్దరు విద్యార్థులు రాకేశ్, కిషన్‌లు కాళేశ్వరం కాలువలో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు రమేశ్‌నాయక్ వారి కుటుంబాలకు చెరో 10 వేల చొప్పున ఇద్దరికి 20 వేల అర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ సహాయాన్ని గిరిజన సంక్షేమ సంఘం అధ్యక్షుడు శివాజీ నాయక్ ద్వారా గిరిజన సంక్షేమ సంఘం నాయకులు బబ్లునాయక్, మాన్‌సింగ్‌నాయక్, కృష్ణనాయక్ సమక్షంలో అందజేయడం జరిగింది. ఈసందర్భంగా కుటంబ సభ్యులను ఓదార్చారు.

## క్షతగాత్రులకు మంత్రి పరామర్శ

**కొల్చారం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** అతివేగం వలన డివైడర్‌ను ఢీ కొట్టడంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరికి స్వల్ప గాయాలైన సంఘటన మెదక్ జిల్లా కొల్చారం లోతువాగు సమీపంలో చేటుచేసుకుంది. మెదక్ రేక్ పాయింట్ ప్రారంభోత్సవ పర్యటన ముగించుకుని హైదరాబాద్‌కు వెళ్తున్న మంత్రి హరీష్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డిలు ప్రమాదం జరిగిన స్థలాన్ని చూసి క్షతగాత్రులను పరామర్శించి హైదరాబాద్‌కు ప్రత్యేక వాహనంలో తరలించాలని కొల్చారం ఎస్ఐ శ్రీనివాస్‌గౌడ్‌కు సూచించారు. వారు బాన్సువాడ నుండి హైదరాబాద్‌కు వస్తున్న క్రమంలో ఈ సంఘటన జరిగిందని తెలిపారు.

## చెరువుల బుంగలు పూడ్చివేత

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త :** వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండాయి. చెరువు తూము ప్రాంతంలో మట్టి పోయి చిన్నపాటి బుంగలు ఏర్పడ్డాయి. చిన్నశంకరంపేట పట్టణంలోని పాత చెరువుకు తూము వద్ద బుంగ పడటంతో గ్రామాధికారులు స్పందించి జెసిబితో మట్టిని వేయించారు. అలాగే ఖాజాపూర్ గ్రామ శివారులో గల అంబారెడి చెరువుకు బుంగ పడటంతో స్పందించిన గ్రామాధికారులు బుంగను పూడ్చి వేశారు.



చిన్నశంకరంపేటలోని పాతచెరువుకు బుంగను పూడ్చిన గ్రామాధికారులు

# రోడ్డు నిర్మించాలంటూ కాంగ్రెస్ నేతల పాదయాత్ర




జంగారాయి నుండి చిన్నశంకరంపేట వరకు పాదయాత్ర చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:** నడవడానికే ఇబ్బందికరంగాఉన్న రోడ్డును నిర్మించడంలో ప్రభుత్వం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పోతరాజు రమణ అన్నారు. సోమవారం జంగరాయి గ్రామం నుంచి చిన్నశంకరం పేట వరకు రమణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు రోడ్డు నిర్మాణం చేపట్టాలంటూ పాదయాత్ర నిర్వహించి తమ నిరసన తెలియచేశారు. అనంతరం రమణ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుండి రహదారి నిర్మాణం చేపట్టాలని అధికారులను, అధికార పార్టీ నాయకులను ఇక్కడి ప్రజలు వేడుకున్నప్పటికి పట్టించుకున్న వారే లేరని అన్నారు. ఈ రహదారి గుండా ప్రయాణించాలంటే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారని, ప్రతి రోజూ ఎదో ఒక ప్రమాదం జరుగుతున్నప్పటికి పాలకులు పట్టించుకోవడం లేదన్నారు. ఇది వర్షాకాలం అయినందున గుంత ఎదో రహదారి ఏదో తెలియని స్థితిలో ప్రజలు ఈ రహదారి గుండా ప్రయాణిస్తున్నారని, ఎద్దైన ప్రమాదం జరిగి క్షతగాత్రులైన, మరణించినా ఎవరు బాధ్యత వహిస్తారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రహదారులను అబివృద్ధి చేస్తున్నామన్న ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం జంగరాయి-చిన్నశంకరంపేట రోడ్డు అని ఎద్దేవా చేశారు. అలాగే తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చినప్పటకి తండాలకు వెళ్లే రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని అన్నారు.ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి చిన్నశంకరంపేట-జంగరాయిరోడ్డు, కొర్విపల్లి తండా రోడ్డు, కొండాపూర్ రోడ్డులను వెంటనే నిర్మించాలని లేనట్లయితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రంలోని మెదక్-చేగుంట రహదారిపై భోజనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సత్యనారాయణగౌడ్, నార్సింగ్ మండల అధ్యక్షులు గోవర్ధన్, ఎంపీటీసీలు శివకుమార్, అంజాగౌడ్, ఉదయ్, గొండ స్వామి, మల్లేష్, రమేష్,స్వామి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆవుల రాజిరెడ్డి, రవీందర్‌రెడ్డి

## వీఆర్ఎల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

### టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నాయకులు రవీందర్‌రెడ్డి

**కొల్చారం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** వీఆర్ఏల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నాయకులు సోమన్నగారి రవీందర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం కొల్చారంలో వారం రోజులుగా నిరవధిక దీక్ష చేస్తున్న వీఆర్ఏలను వారు కలిసి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్వయంగా అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన హామీని అమలు చేయపోవడం సిగ్గు చేటన్నారు. వీఆర్ఏలకు పేస్కేల్ జీవోను వెంటనే అమలు చేయాలని, పదోన్నతులు కల్పించాలన్నారు. వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, ప్రభుత్వం ఇచ్చిన ఈ హామీలన్నీ తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నాగులగారి మల్లేష్‌గౌడ్, మైనార్టీ నాయకులు అక్రమ్, హకీం, కాంగ్రెస్ నాయకులు గోవర్ధన్, ఏసురాజు, మధుసూదన్‌రెడ్డి, అష్రఫ్ తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయం ఎదుట వంటావార్పు

**రామాయంపేట మున్సిపాలిటీ, ఆగస్టు 1, ప్రభాతవార్త:**



రామాయంపేటలో వంటా వార్పు చేస్తున్న వీఆర్ఏలు

సమస్యల పరిష్కారానికైచేస్తున్న వీఆర్ఏల సమ్మె కొనసాగుతూనే ఉంది. వారు చేపట్టి దీక్ష సోమవారానికి 8వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా రామాయంపేట తహశీల్దార్ కార్యాలయం ముందు వంటా వార్పు కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వీఆర్ఏలు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలు విస్మరించడం వల్లనే తాము సమ్మె చేయడం జరుగుతుందన్నారు. 50 సంవత్సరాల నుండి ఉద్యోగం చేస్తున్న వీఆర్ఏల వారసులకు ఉద్యోగం కల్పించాలన్నారు. సమస్యలను పరిష్కరించి పే స్కేల్ విధానం ద్వారా వేతనాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు.సిఎం కేసీఆర్ అసెంబ్లీసాక్షిగా వీఆరేల సమస్యలు పరిష్కరిస్తానని చెప్పినా నేటికీ సమస్యలు పరిష్కరించడంలో విఫలమయ్యారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని వారు తెలిపారు.

## హామీలు నెరవేర్చాల్సిందే

**చిన్నశంకరంపేట, ఆగస్టు 1,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం వీఆర్ఏలకు ఇచ్చిన హామిలను నెరవేర్చాలని మండల వీఆర్ఏల అధ్యక్షుడు గడ్డం మైపాల్ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు వంట-వార్పు చేసి అన్నం తింటూ నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ అంసెబ్లి సాక్షిగా సీఎం కేసీఆర్ ఇచ్చిన హామిలను అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, బాబు, శంకర్, అనిల్, రాజు, శ్రీను, యాదగిరి, లక్ష్మణ్, ఆనంద్, నారాయణ, సత్తయ్య, నర్సింలు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన జడ్‌పి సిఇఓ



అంగన్‌వాడి కేంద్రంలో భోజనాన్ని పరిశీలిస్తున్న జడ్‌పి సిఇఓ వెంకటశైలేష్, ఎంపిడిఓ

**నర్సాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని తుల్జారాంపేట గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సోమవారం జిల్లా పరిషత్ సిఇఓ వెంకట శైలేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సామ్యానాయక్‌తో పలు అభివృద్ధి పనులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్, ప్రక్రియ, అవెన్యు ప్లాంటేషన్, నర్సరీ, క్రిమిటోరియ వంటి అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రాథమిక పాంశాల, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు, కాగా మధ్యాహ్న భోజనంపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. అంతేగాక పంచాయతీ రికార్డులను పరిశీలించారు. పారిశుధ్యం పరిసరాల మంచిగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో జడ్‌పి సిఇఓ వెంకట శైలేస్, తో పాటు ఎంపిడిఓ మార్టిన్ లూథర్, గ్రామ సర్పంచ్ సామ్యానాయక్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి విడుదల : తహసీల్దార్

**కొల్చారం, ఆగస్టు 1 ప్రభాతవార్త:** సింగూర్ ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన వర్షాల వల్ల ప్రాజెక్టుకు 10 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుందని, దీంతో సోమవారం వరద గేట్ల ద్వారా నీటిని విడుదల చేసినట్లు తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాజెక్టు దిగువ ప్రాంతాల వారు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మంజీరా నంది పరివాహక ప్రాంతాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా పశువులు, గొర్రెల కాపరులు, చేపల వేటకు వెళ్లేవారు నదిలోకి వెళ్లవద్దని సూచించారు.

## మిషన్ భగీరథ నీటితో ఆరోగ్యం : ఎఇ

**నిజాంపేట, ఆగస్టు 1 ప్రభాతవార్త:**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా చేస్తున్న నీరు తాగడం వల్ల కలిగే ఉపయోగాలపై మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన నిర్వహించడం జరిగిందని, విద్యార్థులు ఫిల్టర్ నీళ్ల తాగకుండా మిషన్ భగీరథ నీళ్ల తాగాలని ఏఈ భిక్షపతి అన్నారు. ఈ మేరకు మండల పరిధిలోని కల్వకుంట, వెంకటాపూర్(కె) గ్రామాలలో సోమవారం ఆయా గ్రామాల సర్పంచుల ఆధ్వర్యంలో మిషన్ భగీరథ నీటిపై పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం మిషన్ భగీరథ నీటిని, ఫిల్టర్ చేసిన నీటిని సేకరించి పరీక్షలు చేసి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛంద నీటిని తాగించాలని లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అలాగే ప్రజలు మిషన్ భగీరథ నీటిని త్రాగి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు తమ్మన్నగారి కృష్ణవేణి, కాసబోయిన అనిల్ కుమార్, ఎంపీటీసీ భాగ్యలక్ష్మీ, పంచాయితీ కార్యదర్శులు కవిత, నాగలక్ష్మీ, మైక్రో బయాలిస్టు దీప, ల్యాబ్ అసిస్టెంట్ శ్యామయ్య, మాజీ పీఏసీఎస్ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ బైక్ ఇప్పించలేదని ఆత్యహత్య,

**నర్సాపూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తల్లి మోటార్ బైక్ ఇప్పింవచలేదని మనస్థాపం చెందిన ఒక యువకుడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన నర్సాపూర్ మండలం రుస్తుంపేట గ్రామంలో సోమవారం జరిగింది. ఎస్ఐ గంగరాజు కథనం ప్రకారం...రుస్తుంపేట గ్రామానికి చెందిన ఘట్కురి శేఖర్(20) ఆదివారం రాత్రి మద్యంతాగి తల్లి కృష్ణవేణితో మోటార్ బైక్ ఇప్పించమని గొడవ పడ్డాడని తెలిపారు. మేనమామ వచ్చి ఎంత చెప్పినా వినకుండా అదేరాత్రి ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోయాడని తెలిపారు. గ్రామ శివారులోని చెరువులో దూకాడన్న విషయం తెలుసుకున్న కుటంబ సభ్యులు చెరువులో ఆ రాత్రి ఎంత వెదికినా ఆచూకి దొరక లేదన్నారు. తిరిగి సోమవారం ఉదయం చెరువులో గాలించగా శేఖర్ మృతదేహం లభించినట్లు తెలిపారు. మృతుడి తల్లి కృష్ణవేణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గంగరాజు తెలిపారు.



ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డిని సన్మానిస్తున్న ఆలయ అధికారులు, అర్చకులు

## స్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

**కొమురవెల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామిని ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి సోమవారం కుటుంబ సమేతంగా దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డికి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించి శాలువాతో ఆలయ అధికారులు, అర్చకులు సత్కరించారు. ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గీస బిక్ష పతి, టిఆర్ఎస్‌వి నాయకులు ఎర్రుల మహేష్, ఆలయ ఏఈఓ వైరాగ్యం అంజయ్య, సూపరింటెండెంట్ నీల శేఖర్, అర్చకులు మహదేవుని మల్లికార్జున్, ఒగ్గు పూజారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేస్తున్న ప్రభుత్వం

### టిపిసిసి కార్యదర్శి యాదగిరి

**సిద్ధిపేట అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రాష్ట్రంలో విద్యావ్యవస్థను అస్తవ్యస్తంగా తయారు చేసి విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం చెలగాటం ఆడుతుందని టిపిసిసి కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మండిపడ్డారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చి 8 ఏళ్లుదాటినా విద్యారంగం స్థితిగతులు ఏ మాత్రం మారలేదన్నారు. సిఎం కెసిఆర్ విద్యారంగంపై పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని తెలిపారు. పాఠశాలలు తెరిచి రెండునెలలు కావస్తున్నా పాఠ్య పుస్తకాలు లేవని విద్యార్థులకు సంఖ్యకు సరిపడా ఉపాధ్యాయులు లేరని నేటికి యూనిఫామ్ అందలేదన్నారు. మధ్యాహ్న భోజనంలో కనీస నాణ్యత ఉండడం లేదని హాస్టళ్ల పరిస్థితి మరి అధ్వానంగా మారిందన్నారు. విద్యార్థులు పురుగులతో కూడిన అన్నం తింటూ అస్వస్తతకు గురువుతున్న సిఎం కెసిఆర్‌లో మాత్రం చలనం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలన్నారు. గురుకుల, సాంఘీక సంక్షేమ హాస్టళ్లల్లో నాణ్యతతో కూడిన భోజనం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం : ఆర్డీవో



ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిస్తున్న ఆర్డీవో జయచంద్రారెడ్డి

**హుస్నాబాద్, ఆగస్టు 1,ప్రభాతవార్త :** ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకం అని ఆర్డీవో జయచంద్రారెడ్డి అన్నారు. సోమవారం హుస్నాబాద్ లోని ఆర్డీవో కార్యాలయంలో వివిధ పార్టీల నాయకులతో ఓటుహక్కు నమోదుపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసిన ఆయన ప్రజా ప్రతి నిధులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో 18సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు తీసుకునే విధంగా ప్రజాప్రతినిధులు ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రతీ ఒక్కరు గరుడ యాప్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా నూతన ఓటర్ల నమోదుతో పాటు ఓటర్ కార్డులో అడ్రస్, తదితర మార్పులు చేసుకునే వీలుందని ప్రజలకు ప్రజా ప్రతినిధులు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్థార్ మహేష్, గిర్దావర్ రాములు, సీనియర్ సహాయకులు నరేందర్ తో పాటు నియోజకవర్గంలోని వివిధ పార్టీల నాయకులు కేడం లింగ మూర్తి, వంగ వెంకటరామిరెడ్డి, గడిపె మల్లేష్, అయిలేని మల్లిఖార్జునరెడ్డి, బత్తుల శ్రీనివాస్, మాడిశెట్టి శ్రీధర్, బద్దిపడిగ జైపాల్‌రెడ్డి, పచ్చిమట్ల రవిందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వాలు

### -ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి కుమార్




మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

**హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మన్నె కుమార్ మండిపడ్డారు. సోమవారం రోజున ఏఐఎస్ఎఫ్ ఆవిర్బావ వేడుకల్లో భాగంగా హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆవిర్బావ వేడుకలను నిర్వహించగా ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గడిపె సుజిత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కుమార్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడి, విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు లక్ష్మన్, రాజు, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు.

## చాడ వెంకటరెడ్డి పోరాట ఫలితమే గౌరవెల్లి ప్రాజెక్టు

### -సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్




మాట్లాడుతున్న గడిపె మల్లేష్

**హుస్నాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి పోరాట ఫలితమే గౌరవెల్లి ప్రాజెక్టు నిర్మాణం అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్ అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లో మాట్లాడుతూ గడిచిన 40 ఏండ్లలో మెట్ట ప్రాంతమైన హుస్నాబాద్ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేసేందుకు మాజీ ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి చేసిన పోరాటాలు, రాస్తారోకోల వల్లే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గౌరవెల్లి, గండిపల్లి ప్రాజెక్టులను మంజూరు చేశారని గుర్తు చేశారు. కాగా ప్రాజెక్టు నిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించకుండానే ఎమ్మెల్యే సతీష్‌కుమార్ దొంగచాటున ట్రయల్ రన్ చేశారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు సంజీవరెడ్డి, మండల నాయకులు అక్బర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జనగాం రాజ్‌కుమార్. గడిపె సుజిత్‌కుమార్, శివకుమార్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** గౌరవెల్లి ప్రాజెక్టులో భూములు కోల్పోయిన నిర్వాసితులకు ప్రభుత్వం పరిహారం చెల్లించకుండా ట్రయల్‌రన్ చేయడం బాధాకరమని రైతు ఐక్య వేదిక సంఘం నాయకులు పచ్చిమట్ల రవీందర్‌గౌడ్ అన్నారు. సోమవారం హుస్నాబాద్‌లో ఏర్పాటు ఆయన మాట్లాడుతూ ప్రాజెక్టు ట్రయల్ రన్ చేయడానికి తాము వ్యతిరేఖం కాదని కానీ ట్రయల్ రన్‌కు ము oదు నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించ డంతో పాటు ప్రాజెక్టుకు అనుమతులు తీసుకున్న ఎమ్మెల్యేలు ప్రజా ప్రతి నిధులకు సమాచారం ఇవ్వక పోవడం సబబు కాదన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే నిర్వాసితులందరికీ ప్రభుత్వం తరుపున నష్టపరిహారం అందించాలని రవీందర్‌గౌడ్ డిమాండ్ చేశారు.

# విద్యార్థిని తలపై కర్రతో కొట్టిన ఉపాధ్యాయుడు

### ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని బిజెపి నాయకుల నిరసన



పాఠశాల వద్ద ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు

**గజ్వేల్, ఆగస్టు 1 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ధర్మారెడ్డిపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో శ్రీరాం రమేష్ కుమార్తె శ్రీరాం హర్షిత 7వ తరగతి చదువుతుంది. ఉపాధ్యాయుడు నర్సింహులు విద్యార్థిని హర్షితను శనివారం కర్రతో కొట్టడంతో తలపై పెద్దగా బొడుపు కట్టి రక్తం కారడంతో ఏడుస్తూ ఇంటికి వెళ్ళి తల్లి దండ్రులతో చెప్పింది. దీంతో వెంటనే తల్లిదండ్రులు హర్షితను ఆసుపత్రికి తీసుకెళ్లి ప్రథమ చికిత్స చేయించి తిరిగి ధర్మారెడ్డిపల్లి గ్రామానికి చేరుకున్నారు. కాగా శుక్రవారం నుంచి ఉపాధ్యాయుడు పాఠశాలకు రాకపోవడంతో సోమవారం కుటుంబ సభ్యులు, యువకులు, ప్రజలు పాఠశాల వద్దకు వెళ్లి పిల్లలను బయటకు పంపి గేట్ వేసి నిరసన చేపట్టారు. ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని భారతీయ జనతా పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షుడు బండారు మహేష్ డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుడు నర్సింహులు చదువుచెప్పి ఓనమాలు నేర్పాల్సిన చేతులతో విద్యార్థులను ఇష్టం వచ్చినట్లు కొడుతూ అసభ్య పదజాలంతో తిడుతున్న అతడిని వెంటనే విధులనుంచి తొలగించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అక్కడ ఉన్న ఉపాధ్యాయులు ఎంఈఓకు ఫోన్ చేయగా తనకు సంబంధం లేకుండా ప్రిన్సిపాల్‌కు, ఉపాధ్యాయునికి మధ్య జరిగే గొడవ వల్ల ఇలా జరుగుతుందని, సంబంధం లేకుండా మాట్లాడు తుందన్నారు. ప్రిన్సిపాల్ బాగానే చూసుకున్నప్పటికీ ఉపాధ్యాయుడు నర్సింహులు ఎవరిని లెక్క చేయకుండా వ్యవహరిస్తున్నాడని, గతంలో పలుమార్లు గ్రామస్థులు, ప్రిన్సిపాల్ హెచ్చరించినా తన తీరు మారడంలేదని, ఇలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని బిజెపి నేతలు తల్లిద oడ్రులు కోరారు.

## సిపిఐ నూతన గ్రామశాఖల ఎన్నిక

**హుస్నాబాద్/అక్కన్నపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త :** అక్కన్నపేట మండలంలోని బొడిగపల్లి, గోవర్ధనగిరి గ్రామాలలో సిపిఐ పార్టీ నూతన గ్రామశాఖలను సోమవారం ఎన్నుకున్నట్లు పార్టీ మండల సహాయకార్యదర్శి కొమ్ముల భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా బొడిగపల్లి గ్రామ కార్యదర్శిగా గట్టు బాబు, సహాయ కార్యదర్శిగా రవిందర్, కోశాధికారిగా బైరి బిక్షపతిలను ఎన్నుకుని, అనంతరం గోవర్ధనగిరి గ్రామ కార్యదర్శిగా మెడబోయిన సారయ్య, సహాయ కార్యదర్శిగా పెండ్యాల బాల్‌రాజు, కౌన్సిల్ సభ్యులుగా పర్శరాములును ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 3న పార్టీ మండల మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పిట్టల సీను, నర్సయ్య, అక్షయ, అపర్ణ, ప్రమీల, వినోద్, లక్ష్మి, కనుకయ్య, సారయ్య పాల్గొన్నారు.

## విద్యార్థుల నైపుణ్యాన్ని పెంచేందుకే ఉపాధ్యాయులకు శిక్షణ

**హుస్నాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** ప్రాథమిక, మాధ్యమిక స్థాయి విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచేందుకు రీజినల్ ఇనిస్టిట్యూట్ ఎడ్యుకేషన్ వారు మైసూర్‌లో నేటి(మంగళవారం) నుండి ఆరవ తేదీ వరకు నిర్వహించే ఉపాధ్యాయులకు ఆంగ్ల శిక్షణ కార్యక్రమంలో తమిళనాడు, తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వనున్నట్లు హుస్నాబాద్ బాలుర ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ పంజా రాజమల్లయ్య తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి తనకు ఆహ్వానం వచ్చిందన్నారు. ఈ ఆహ్వానాన్ని అందించిన జిల్లా విద్యాధికారి రవికాంతరావు, మండల విద్యాధికారి దేశిరెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు బండారి మనీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బోధన అధ్యాపకులకు దరఖాస్తు ఆహ్వానం

**దుబ్బాక, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లచ్చపేట మోడల్ స్కూల్లో హిందీ, ఇంగ్లీష్, మ్యాథమెటిక్స్‌లకుగాను అధ్యాపక బోధనకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సుప్రియ ఒపత్రిక ప్రకటనలో తెలిపారు. హిందీ బోధనకు గ్రాడ్యుయేషన్‌తోపాటు ఎచ్‌పిటి, టెట్, 9 నుండి ఇంటర్మీడియట్ ఇంగ్లీష్ బోధనకు పిజి,బిఏడి, టెట్‌లో 55శాతం మార్కులు, 9 నుండి ఇంటర్మీడియట్ విద్యార్థులకు మ్యాథమెటిక్స్ బోధించుటకు పిజి, బిఏడి, టెట్ లో 55శాతం మార్కులు కలిగి ఉన్నవారు బుధవారం పాఠశాలలో జరిగే డెమోకు ఉదయం 10:30 నిమిషాలకు హాజరు కావల్సిందిగా తెలిపారు.

## వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందజేత

**జగదేవ్‌పూర్, ఆగస్టు 1 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య మండల, పట్టణ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఇటీవల భద్రాచలంలో వరద కారణంగా అన్ని కోల్పోయిన బాధితులకు సహాయార్థం సోమవారం 15 క్వింటాళ్ల బియ్యం, నిత్యావసర సరుకులు, బట్టలను భద్రాచలం నర్సింహ సేవా సమితి ద్వారా పంపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు శేఖర్, గుబ్బ శ్రీనివాస్, బుద్ద వెంకటయ్య, రాములు, బుద్ద సత్యం, అమర రాము, నాగరాజు, వెంకటేషం, సత్యపాల్, కొండల్, అమర రాంనివాస్, మహిళా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 17 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరుగా పేరు నమోదు చేయించాలి

### 18 ఏళ్లు నిండినవారు బూస్టర్ డోస్ వేసుకోవాలి

### మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

కొత్త ఓటరు నమోదులో 17 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. నియోజకవర్గంలోని మండల, గ్రామస్థాయి ప్రజాప్రతినిధులు, మున్సిపల్ కౌన్సిలర్లతో సోమవారం కరోనా బూస్టర్ డోస్, ఐ క్యాంపు నిర్వహణ, మోకాలి చిప్ప మార్పిడి, మన ఆరోగ్యం–మన చేతుల్లో ఉండేలా ప్రజలను చైతన్యపర్చడం, బూత్ లెవల్ స్థాయిలో కొత్త ఓటరు నమోదు అంశాలపై టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 18 యేండ్లు నిండిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఉచితంగా కరోనా బూస్టర్ డోస్ వేస్తుందన్నారు. కొత్త ఓటరు నమోదు కార్యక్రమంలో ఈ సారి 17 సంవత్సరాలు నిండిన వారికి కూడా ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. పట్టణంలోని ప్రతి వార్డులో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి కంటి పరీక్షలు చేయించాలన్నారు. ఉచిత కంటి వైద్య శిబిరాలపై డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ కాశీనాథ్ ప్రత్యేక దృష్టి పెట్టాలని అదేశించారు. ఉచిత కంటి వైద్య శిబిరాలను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ప్రైవేటు అసుపత్రుల్లో లక్షల్లో ఖర్చు అయ్యే వైద్యాన్ని ప్రభుత్వం ఉచితంగా చేస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకునేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలన్నారు. ఆర్థోపెడిక్ క్యాంపులు నిర్వహించాలన్నారు. ఆశా కార్యకర్తల సాయంతో మోకాళ్ల నొప్పులతో బాధపడే వారిని గ్రామాల వారీగా గుర్తించి క్యాంపులకు తరలించి మోకాలి చిప్ప మార్పిడి అవసరమైన వైద్య నిపుణులు, సదుపాయాలతో పేద సామాన్యులకు వైద్యం అందించాలని నిర్ణయించినట్లు తెలిపారు. అయిల్‌ఫామ్ సాగుపై ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. సీజనల్ వ్యాధులు సోకుండా ముందస్తుగా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి ఫ్రైడే డ్రైడే అదివారం 10 గంటలకు 10 నిమిషాలు ఎవరి ఇంటిని వారు శుభ్రం చేసుకునే కార్యక్రమాన్ని మరింత ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.




గ్రీన్ డే వేడుకల దృశ్యం

## కేరళ స్కూల్‌లో గ్రీన్ డే వేడుకలు

**హుస్నాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** పట్టణంలోని కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం గ్రీన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు గ్రీన్ కలర్ డ్రెస్సులతో వచ్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ మాట్లాడుతూ పిల్లలందరూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన హరితహారం కార్యక్రమంలో పాల్గొని కనీసం ఒక్కో విద్యార్థి ఒక్క మొక్కను నాటి వాటి సంరక్షణ బాధ్యతలు స్వీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శైలేందర్, శ్రీనివాస్, రజిత, మధుమిత, శైలజ, పద్మ తదితరులు పాల్గొన్నార

## సిఎం సహాయ నిధి ఒక వరం

**చేర్యాల, ఆగస్టు 1, ప్రభాతవార్త :** సిఎం సహాయ నిధి పేదలకు ఒక వరం లాంటిదని టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు పాల బాలరాజు, బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు బీర రాములు, యువజన కార్యదర్శి బోయిని హరికృష్ణలు అన్నారు. మండల పరిధిలోని అకునూరు గ్రామానికి చెందిన పోలోజు నరసింహచారికి సిఎం సహాయ నిధి నుంచి మంజూరు వచ్చిన రూ.21 వేల చెక్కును సోమవారం లబ్దిదారునికి అందించారు. నిరుపేదలు కార్పోరేట్ అసుపత్రుల్లో చికిత్సలు చేయించుకోవడానికి సిఎం సహాయ నిధి ఎంతో మేలు చేస్తుందన్నారు. టిఆర్ఎస్ సర్కారు అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు.

## తీగుల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

### -రిలే నిరాహారదీక్ష చేపట్టిన గ్రామస్తులు

**జగదేవ్‌పూర్, ఆగస్టు 1 (ప్రభాతవార్త):** తీగుల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ సోమవారం మండల సాధన సమితి ఆధ్వర్యంలో రిలేనిరాహారదీక్షను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముందుగా తీగుల్ గ్రామంలోని డాక్టర్ బిఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి అనంతరం వీధులగుండా గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని నినాదాలు చేస్తూ ర్యాలీగా వెళ్లి దీక్ష శిబిరంకు చేరుకొని రిలేనిరాహారదీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భానుప్రకాశ్‌రావు, పిఎసిఎస్ డైరెక్టర్ భూమయ్య, తెరాస ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగని అయిలయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం కొత్త మండలాలను ఏర్పాటు చేస్తుందని, అందులో భాగంగా తీగుల్ గ్రామాన్ని కూడా మండలంగా ప్రకటించాలని, మండలానికి కావాల్సిన అర్హతలు అన్ని గ్రామానికి ఉన్నాయని, గ్రామానికి చుట్టుముట్టు 12 గ్రామాలు అనుకూలంగా ఉండి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ఎస్సీ, బిసి హాస్టల్, సబ్‌స్టేషన్, మండల కార్యాలయాలకు సరిపడే ప్రభుత్వ స్థలాలు, గ్రామ జనాబా 5500, ఓటర్ల సంఖ్య 3,400 ఉన్నాయని, గ్రామాన్ని మండలంగా చూడాలని గ్రామ ప్రజలు మూడు దశాబ్దాల కాలంగా పోరాటం సాగిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి హరీశ్‌రావు చొరవ తీసుకొని తీగుల్ గ్రామాన్ని నూతన మండలకేంద్రంగా ప్రకటించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి మంజులమహేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ అయిలయ్య, మాజీ ఎంపీటిసి కోటయ్య, మర్కుక్ మండలం అంగడికిష్టాపూర్ గ్రామ సర్పంచ్ రాములుగౌడ్, ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, తీగుల్ మండల సాధన సమితి సభ్యులు అశోక్, ఎల్లారెడ్డి, నర్సింహ్మారెడ్డి, అంజిరెడ్డి, వెంకట్, రాజు, ఆంజనేయులు, పర్శరాం, మహేందర్‌రెడ్డి, లక్ష్మి, రాములమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణ మున్సిపాలిటీలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పట్టణ మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. పట్టణ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో పలువురు నుంచి వచ్చిన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరమే సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మేనేజర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎఈలు మహేష్, అన్వేష్‌రెడ్డి, యాదగిరి, పృథ్వీ, అర్ఓ శ్రీకాంత్, ఎస్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ

**దుబ్బాక, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండలపరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు బిజెపి రాష్ట్ర నాయకుడు రాజ్‌గోపాల్ జన్మదినం సందర్భంగా ఉచితంగా నోట్ పుస్తకాలను ఎంపిటిసి బోల్లారం కనకయ్య, గ్రామ నాయకులు పోతనక దుర్గయ్య, గాజుల నరేందర్, ఎర్రోల్ల స్వామి, గుడెపు నవీన్, గ్రామ పెద్దలు మంగళి శ్రీనివాస్, బోనాల ఎల్లం, ప్రధానోపాధ్యాయుడు హరిప్రసాద్‌లు సోమవారం అందించారు.

# ప్రైవేటుకు ధీటుగా రూపుదిద్దుకుంటున్న ప్రభుత్వ పాఠశాలలు

### ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**బెజ్జంకి, ఆగస్టు 1, ప్రభాతవార్త :**

ప్రైవేటుకు ధీటుగా రాష్ట్రంలో అన్ని హంగులు, నాణ్యత ప్రమాణాలతో ప్రభుత్వ పాఠశాలలు రూపు దిద్దుకుంటున్నాయని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. సోమవారం మండలంలోని గుండారం, గుగ్గిల్ల గ్రామాల్లో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అన్నిరకాల వసతులతోపాటు డిజిటల్ తరగతులు, ప్రవేశపెట్టి విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం దేవక్కపల్లి, దాచారం, నర్సింహులపల్లి, చీలాపూర్, ఎరవెల్లివాడ, పెరుక బండ, రేగులపల్లి గ్రామాల్లో పర్యటించి పలువురు లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అలాగే మండల కేంద్రంలోగల మార్కెట్ యార్డులో అదనపు నిర్మాణ పనులను, గుండారం గ్రామ పాఠశాలలో డైనింగ్ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల




మన ఊరు మన బడి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే రసమయి

నిర్మల, సర్పంచ్‌లు కరివేద విజయలక్ష్మీ, పెంట మీది శ్రీనివాస్‌గౌడ్, కుసుంబ అంజవ్వ, రావుల మొండయ్య, ఎరవెల్లి మమత, కర్రావుల సరోజన, జెల్ల ఐలయ్య, సీత లక్ష్మీ, చెట్టి లావణ్య, ఎఎంసి చైర్మన్ కచ్చు రాజయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాకాల మహిపాల్‌రెడ్డి, ఎంఈఓ పావని, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. కాగా జడ్పీటిసి కనగండ్ల కవితను పరామర్శించి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అలాగే కూన శ్రావణ్ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురికాగా పరామర్శి oచి అరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.



విఆర్ఎల దీక్షకు మద్దతు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

## విఆర్ఎల దీక్షకు కాంగ్రెస్ మద్దతు

**గజ్వేల్, ఆగస్టు 1 (ప్రభాతవార్త):** విఆర్ఎల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల అధ్యక్షుడు విరూపాక శ్రీనివాస్‌రెడ్డి, గజ్వేల్ పట్టణ అధ్యక్షుడు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి నక్క రాములుగౌడ్ డిమాండ్ చేశారు. సోమవారం గజ్వేల్‌లోని ఐఓసి ప్రాంగణంలో వారం రోజుల నుంచి విఆర్ఎలు రిలే నిరాహారదీక్షలు చేపట్టగా సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారికి సంఘీభావం తెలుపుతూ దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ సాక్షాత్తు అసెంబ్లీలోనే విఆర్ఎలను రెగ్యులర్ చేస్తానని చెప్పి రెండు సంవత్సరాలు గడిచినా ఎలాంటి పేస్కేల్ లేకుండా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం హయాంలో ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండకూడదని చెప్పిన కెసిఆర్ ఇలాంటివి చేయడం మంచిపద్దతి కాదన్నారు. విఆర్ఎల సమస్యలు వెంటనే తీర్చకపోతే కాంగ్రెస్ పార్టీ పక్షాన పెద్దఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు వాహిద్‌ఖాన్, అయిల మహేందర్, దాతర్‌పల్లి లక్ష్మణ్, క్యాసారం బాబా, మల్లారెడ్డి, నర్సింలుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కొండపాకలో విఆర్ఎల వినూత్న నిరసన



విఆర్ఎల సమ్మెకు సంఘీభావం తెలుపుతున్న తహసీల్దార్ హుస్సేన్

**కొండపాక, ఆగస్టు 1, ప్రభాతవార్త :** విఆర్ఎలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారం నాటికి 8వ రోజుకు చేరుకున్న సందర్భంగా వారు మోకాళ్లపై కూర్చోని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జిల్లా కార్యదర్శి జేఏసి జిల్లా కో కన్వీనర్ మిద్దె కృష్ణమూర్తి, మండల అధ్యక్షుడు బాలకిషన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ విఆర్ఎలకు ఇచ్చిన హామిలను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కాగా విఆర్ఎల సమ్మెకు తహసీల్దార్ మహ్మమద్ హుస్సేన్, ఆర్ఐ హరీష్‌కుమార్, వీఆర్ఓ స్వామి, సురేష్ సంఘీభావం ప్రకటించారు. సమ్మెలో విఆర్ఏ సంఘం నాయకులు సాయిబాబా, చంద్రమౌళి, కనక లక్ష్మి, లచ్చవ్వ, తుపార్ల సత్తయ్య, పోచవ్వ, కిష్టయ్య, అల్లం రమేష్, ఆంజనేయులు, అమ్ముల ఎల్లయ్య, లలిత, సత్తమ్మ, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు. తమ సమ్మెకు సంఘీభావం తెలిపిన తహసీల్దార్‌తోపాటు సిబ్బందికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

## నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్వచ్ఛత పక్షోత్సవాలు




ప్రతిజ్ఞ చేయిస్తున్న అధికారులు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** భారత ప్రభుత్వం, నెహ్రూ యువ కేంద్రం ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీనుంచి 15వరకు స్వచ్ఛత పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని దానిలో భాగంగా సోమవారం యూనియన్ బ్యాంకు ఉచిత శిక్షణ కేంద్రంలో స్వచ్ఛత ప్రతిజ్ఞతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి మూల రంజిత్‌రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛత పక్షోత్సవాలు ఆగస్టు 1 నుంచి 15 రోజుల పాటు ప్రభుత్వ కార్యాలయాలు, అసుపత్రులు, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీలు పరిశుభ్రం చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. అలాగే డోర్ టూ డోర్ క్యాంపెయిన్, వాల్‌రైటింగ్‌లు, పోస్టర్స్, పలు శుభ్రతకార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. నెహ్రూ యువ కేంద్ర సహాయ అధికారి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ అజాధి కా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా హార్‌గర్ తిరంగా కార్యక్రమాన్ని 13, 14, 15వ తేదీలలో నిర్వహించాలని ప్రతి ఇంటిపైన జాతీయ జెండా ఎగరాలని వారు పిలుపునిచ్చారు. స్వచ్ఛభారత్ 100 గంటల పని కార్యక్రమాన్ని భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతిఏటా నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో సంఘ సభ్యులు బాయ్‌కాడి లక్ష్మణ్, రాజు, పరమేష్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు

**సిద్దిపేట అర్బన్, ఆగస్టు 1, ప్రభాతవార్త :** రాష్ట్ర ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు సిద్దిపేట మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని మాజీ మున్సిపల్ చైర్మన్ కడవెర్గు రాజనర్సు అన్నారు. పట్టణంలోని 33వ వార్డులో సోమవారం ఎస్ఎస్ ఫంక్షన్ హాల్‌లో డిఎంహెచ్ఎ డాక్టర్ కాశీనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఆయన వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ తస్లీమ్‌బేగమ్ అబ్దుల్‌మోయిజ్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి అపరేషన్ అవసరం ఉన్న వారికి మంత్రి హరీష్‌రావు సహకారంతో ఉచితంగా అపరేషన్ చేయించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, కో-అప్షన్ సభ్యులు మేర సత్తయ్య, కంటి వైద్య శిబిరం నోడల్ అధికారి జాకీర్‌హుస్సేన్, మహేందర్, అప్తాలామిక్ ఆఫీసర్లు భద్రయ్య, శ్రీనాథ్, శ్రీనివాస్, ఎల్‌టి తిరుపతిరెడ్డి, ఏఎన్ఎం రేణుక, ఆర్‌పి సునీత, అశ కార్యకర్త స్వరూప, నాయకులు శ్రీనివాస్, గోరె మియా, ఎర్రం రమేష్, ఖయ్యుమ్, పాషా తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**అక్కన్నపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త :** మండలంలోని కుందన్‌వానిపల్లి గ్రామానికి చెందిన ఏటేటి రాఘవరెడ్డి భార్య రమాదేవి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన విషయం తెలుసుకున్న హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీన్‌రెడ్డి సోమవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతికి గల కారణం అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, టౌన్ అధ్యక్షుడు లింగమూర్తి, గ్రామ ఎంపిటిసి స్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎంపి కొత్త ప్రభకర్‌రెడ్డి పరామర్శ

**దుబ్బాక, అగస్ట్ 1, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని రేపాక రాంరెడ్డి సతీమణి, ముచ్చర్ల కన్నయ్య పంతులు తండ్రి, దుబ్బాక పట్టణ పార్టీ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్ నానమ్మ లు ఇటీవలే వివిధ కారణాలతో మరణించగా, లచ్చపేట వార్డులో వార్డు కౌన్సిలర్ కురపాటి బంగారయ్య పెద్ద కుమారుడు ఆనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాలను విరివిరిగా పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలకు టిఆర్ఎస్ సర్కార్ అండగా నిలుస్తుందన్నారు. వీరి వెంట జడ్పిటిసి కడతల రవిందర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ వెంకటయ్య, సీనియర్ నాయకుడు రొట్టె రాజమౌళి పంతులు, పిఏసిఎస్ ఛైర్మన్ శేర్ల కైలాసం, వైస్ ఎంపిపి ఆస్క రవి, నాయకులు బండి రాజు, గన్నె భూంరెడ్డి, డాక్టర్ కృష్ణ, జీడిపల్లి రవి, దొమ్మాట భూపాల్, కిసన్ రెడ్డి, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్‌ఏల హామీలు నెరవేర్చాలి



డబుల్‌బెడ్‌రూం ఇళ్లను లాటరీ ద్వార ఎంపిక చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## లాటరీ పద్ధతిలో డబుల్ ఇళ్ల కేటాయింపు

**జహీరాబాద్(కోహీర్), ఆగస్టు 1, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని దిగ్వాల్ గ్రామంలో సోమవారం డబుల్ బెడ్ రూం ఇండ్ల యజమానులను లాటరీ పద్ధతిలో ఎంపిక చేశారు. మండలంలోని దిగ్వాల్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే మాణిక్‌రాఉ హాజరై లాటరీ పద్ధతిలో 88 ఇండ్లకు గాను 74 మందికి ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి వ్యక్తి సంతోషంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు లక్ష్యమన్నారు. అర్హులైన వారు ఇంకా ఇండ్ల కోసం ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్‌డిఓ రమేశ్ బాబు, తహసీల్దార్ కిషన్, ఎంపిఓ సుజాత, గ్రామ ఉప సర్పంచ్ రియాజ్, టిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు, నాయకులు గోవర్ధన్‌రెడ్డి, ఇజ్రాయిల్ బాబి, విఠల్‌రెడ్డి, బక్కారెడ్డి, కరణ్, ముదశిరి, లబ్దిదారులు పాల్గొన్నారు.

### నాలుగు పంచాయతీలకు 96 డబుల్ బెడ్‌రూం ఇళ్లు
**- లాటరీద్వార ఎంపిక చేసిన ఆర్‌డిఓ**



డబుల్ బెడ్‌రూం ఇండ్లను కేటాయిస్తున్న ఆర్‌డిఓ దృశ్యం

**కంది, ఆగస్టు 1, ప్రభాతవార్త:** లాటరీ పద్ధతిలో మండలంలోని 4 పంచాయితీలకు 96 డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించారు. మండల కేంద్రమైన కందిలోని రైతు వేదికలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో మండల కేంద్రమైన కందితో పాటు మండలంలోని కాశీపూర్, ఉత్తర్‌పల్లి, ఎర్దనూరు గ్రామాలకు చెందిన వారికి 96 ఇండ్లు ఆర్‌డిఓ (లాటరీ పద్ధతితో ఎంపికైన వారికి) కేటాయించారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్, ఎంపిఓ మహేందర్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షురాలు సరళ, జడ్పీటిసి సభ్యులు కొండల్‌రెడ్డి, కంది, కాశీపూర్ గ్రామాల సర్పంచులు విమల వీరేశం, ఫరీదా జావీద్, ఎంపిటిసి సభ్యులు, నాయకులు లక్ష్మణ్‌గౌడ్, నందు కిశోర్, మోహన్‌రెడ్డి, క్రిష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా అధికారి
**-ఉపాధ్యాయులకు సూచనలు చేసిన అనురాధ**

**చౌటకూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఉపాధ్యాయుల తొలిమెట్టు శిక్షణ కేంద్రాన్ని జిల్లా సెక్టోరియల్ అధికారిణి అనురాధ సందర్శించి ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు. పుల్కల్, చౌటకూర్ మండలాలకు చెందిన ఉపాధ్యాయులు తొలిమెట్టు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. శిక్షణా కేంద్రానికి చేరుకన్న అనురాధ ఉపాధ్యా యులను ఉద్దేశించి ప్రసంగిస్తూ పుస్తక ఆధారిత ప్రణాళిక బద్దంగా బోదించి విద్యార్థుల్లో కనీస సామర్థాలు, తరగతి వారి సామర్థ్యాలు సాధించాలన్నారు. ప్రతి విద్యార్థి 100 శాతం హాజరు ఉండేలా చూడాలన్నారు. విద్యార్థి 3రోజులు బడికి రాకుంటే వారి ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులతో చర్చించాలన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి డి అంజయ్య, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు జి క్రిష్ణారెడ్డి, రవికుమార్, ఆర్పీలు లక్ష్మీనారాయణ, మల్లేశం, ఉమారాణి, లావణ్య, సీఆర్‌పిలు ఆంజనేయులు,మల్లేశం, వినయ్, ప్రభాకర్, ఉపాధ్యాయులు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## సింగూరు ప్రాజెక్టు నుంచి నీరు విడుదల
**-ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న తహసీల్దార్**



నీటిని విడుదల చేసిన దృశ్యం

**పుల్కల్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** సింగూరు ప్రాజెక్టు నుంచి నీటిని విడుదల చేస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ పరమేశ్వర్ సూచించారు. సింగూరు ప్రాజెక్టు ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో ప్రాజెక్టులోకి 10వేల క్యూసెక్కుల నీరు చేరుకుందన్నారు. ప్రాజెక్టు నుంచి గేట్ల ద్వార వరద నీటిని విడుదల చేస్తున్నందున ప్రాజెక్టు దిగుబ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పశువుల కాపరులు మరింత జాగ్రత్తగా మసులుకోవాలని వివరించారు. చేపల వేటకు పోయే వారు నదిలోకి వెళ్లకూడదని సూచించారు. చౌటకూరు మండలంలోని ఆయా గ్రామాల్లో తహసీల్దార్ కృష్ణయ్య టాం-టాం ద్వార ప్రజలకు సమాచారం అందించారు.

## వండర్‌బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ అవార్డును అందుకున్న బలరాం

**రామచంద్రాపురం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గాన సభలో కళానిలయం సోషల్ కల్చరల్ ఆర్గనేజేషన్ ఆధ్వర్యంలో పి వి నరసింహారావు 101వ జయంతి వేడుకలలో భాగంగా వంబర్ బుక్ ఆఫ్ రికార్డ్ ఇంటర్నేషనల్ ప్రధానోత్సవం 2022 నిర్వహించారు. సోమవారం రామచంద్రాపురం పట్టణానికి చెందిన శ్రీ బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం ఈ యొక్క అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బలరాం మాట్లాడుతూ ఈ అవార్డు రావడంతో మాపైన మరింత బాధ్యత పెరిగిందని ఆశిస్తూ, రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు చేయడానికి శ్రీ బాలాజీ ఫౌండేషన్ ముందుంటుందని ఆకాంక్షించారు. గత 6 సంవత్సరాలుగా శ్రీ బాలాజీ ఫౌండేషన్ ద్వారా చేస్తున్నటువంటి సేవలకు గుర్తింపుగా ప్రముఖుల చేతుల మీదుగా 45వ అవార్డు అందుకోవడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. కళానిలయం సంస్థ వ్యవస్థాపకులు సురేందర్‌కు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### ఐఎంఎ మెడికల్ ఎడ్యుకేషన్

బిఎస్‌ఎఫ్ సహకారంతో ఇండియన్ మెడికల్ అసోసి యేషన్ నేషనల్ పాయిజన్స్ ఇన ఫ్ర్మేషన్ సెంటర్ ఎఐఐఎంఎస్-న్యూఢిల్లీతో కలిసి బిఎస్‌ఎఫ్ 250 మంది డాక్టర్లు, వైద్య విద్యార్థులకు కంటిన్యూయింగ్ మెడికల్ ఎడ్యుకేషన్స్ ప్రత్యేకంగా వర్చు వల్ శిక్షణ నిర్వహించింది. రోగనిర్ధారణ, చికిత్స ప్రొటోకాల్స్‌పై రిఫ్రెషర్ అందించడం యాక్సిడెంటల్ ఆగ్రోకెమికల్ పాయిజనింగ్ సంఘట నలను సంభాళించడంపై ఆమో దించిన ప్రొటోకాల్స్ ప్రకారం వైద్య సమాజానికి మద్దతు ఇవ్వడం శిక్షణ లక్ష్యం. మెడికో టాక్సికాలజీ హ్యూమన్ హెల్త్ రిస్క్ ఎసెస్మెంట్ అండ్ ఫుడ్ సేఫ్టీపై అంతర్జాతీయ నిపుణులు డా.డెబ్రబట కనుంగో సవివరమైన శిక్షణ నిర్వహించారు.

## మాజీ ఎమ్మెల్యే విజయపాల్‌రెడ్డి

**మనూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** శాసన సభ సాక్షిగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహారెడ్డి విజయపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన మనూర్‌లోని తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఏలు నిర్వహిస్తున్న నిరవధిక నిరసన దీక్ష శిబిరానికి విజయపాల్‌రెడ్డి చేరుకుని వీఆర్‌ఏలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ విఆర్‌ఏలకు పే స్కేలు అమలు చేయాలని, అర్హులైన వారికి పదోన్నతులు కల్పించాలని, 55 సంవత్సరాల వయసు దాటి వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల విఆర్‌ఏలు పాల్గొన్నారు.

### చౌటకూర్‌లో..

**చౌటకూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని చౌటకూర్, పుల్‌కల్ మండల కేంద్రాల్లోని తహసీల్దార్ కార్యాలయాల వద్ద విఆర్‌ఏలు నిర్వహిస్తున్న నిరవధిక దీక్షలు సోమవారంతో 8వ రోజుకు చేరుకుంది. ముఖ్యమంత్రి చేసిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ విఆర్‌ఏలు తహసీల్దార్ కార్యాలయాల ముందు టెంట్లు వేసుకుని నరసన వ్యక్తం చేస్తున్న విషయం పాఠకులకు విధితమే. సోమవారం చౌటకూరులో వంటావార్పు చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. చౌటకూర్, పుల్కల్ మండలాల్లో విఆర్‌ఏలు దీక్షలో పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమాల్లో విఆర్‌ఏలు పాండు, నారాయణ, పెంటయ్య, సంగీత, ఈశ్వరమ్మ, మల్లీశ్వరి, క్రిష్ణవేణి, మహేశ్వరి, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### వంటా వార్పుతో విఆర్‌ఏల నిరసన





నాగల్‌గిద్ద, మనూర్‌లలో విఆర్‌ఏలకు మద్దతు తెలుపుతున్న మాజీ ఎమ్మెల్యే

**కంది, ఆగస్టు 1, ప్రభాతవార్త:** తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఏలు నిర్వహిస్తున్న నిరవధిక దీక్షలో భాగంగా సోమవారం వంటా వార్పు చేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. తమ డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని విఆర్‌ఏలు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో విఆర్‌ఏల సంఘం మండల అధ్యక్షులు యాదగిరి ఉపాధ్యక్షులు శ్రీనివాస్, నాయకులు మల్లేశం, వెంకటేశం, సురేష్, మహేందర్, పెంటయ్య, జయప్రద, లత, సంతోష, రాణెమ్మ, పుష్పమ్మ తదితరులు ఉన్నారు.

### విఆర్‌ఏలకు మాజీ ఎమ్మెల్యే మద్దతు

**నాగల్‌గిద్ద, ఆగస్టు 1, ప్రభాతవార్త:** విఆర్‌ఏలు చేస్తున్న నిరవధిక సమ్మెకు నారాయణఖేడ్ మాజీ శాసన సభ్యులు మహారెడ్డి విజయపాల్‌రెడ్డి మద్దతు ప్రకటించారు. మండల కేంద్రమైన నాగల్‌గిద్దలో విఆర్‌ఏలు చేస్తున్న దీక్షా శబిరానికి విజయపాల్‌రెడ్డి చేరుకుని తన వంతుగా సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా విజయపాల్‌రెడ్డి మాట్లాడుతూ శాసన సభ సాక్షిగా ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన హామీలు అమలే చేయకపోవడం ఏమటని ప్రశ్నించారు. వారం రోజులుగా విఆర్‌ఏలు దీక్షలు నిర్వహిస్తున్నా ప్రభుత్వానికి చలనం రాకపోవడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా స్పందించి విఆర్‌ఏలకు పే స్కేలు, ఉద్యోగ భద్రత, 55 ఏండ్ల వయసు మీద పడిన వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మోహన్‌రెడ్డి, నాయకులు సురేష్ పాటిల్, రమేశ్‌యాదవ్, హనుమంతు, విఆర్‌ఏలు రమేష్, జగన్, మల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

### జహీరాబాద్,మగుడంపల్లిలో..

**జహీరాబాద్(మగుడంపల్లి), ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మొగుడంపల్లిలోని తహసీల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఏలు నిర్వహిస్తున్న నిరసన దీక్షకు భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వీరారెడ్డి మాట్లాడుతూ సాక్షాతు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు చేసిన హామీలు అమలు కాకుంటే ఇక మంత్రుల, ఎమ్మెల్యేల హామీల మాటేమిటని ప్రశ్నించారు. తాను చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని కేసిఆర్‌కు సూచించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, జనార్ధన్‌రెడ్డి, శ్రీకాంత్, సురేశ్, వెంకట్, రమేశ్, శివలాల్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

### విఆర్‌ఏలకు మద్దతు ప్రకటించిన కాంగ్రెస్

**జహీరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** పట్టణంలోని తహసీ ల్దార్ కార్యాలయం ముందు విఆర్‌ఏలు నిర్వహిస్తున్న దీక్షకు కాంగ్రెస్ నాయకులు మద్దతు ప్రకటించారు. సోమవారం విఆర్‌ఏల దీక్షా శిబిరానికి జహీరాబాద్ మండల, పట్టణ శాఖ అధ్యక్షులు నాయకులతో కలిసి చేరుకుని విఆర్‌ఏలకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పి నర్సింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలులు మాట్లాడుతూ శాసన సభ సాక్షిగా ముఖ్యమంత్రి చేసిన హామీలే అమలు కాకుంటే తెలంగాణ బంగారు తెలంగాణ ఎలా అవుతుందని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి చేసిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కె భీమయ్య, అక్బర్ హుస్సేన్, జెమిలోద్దిన్, నరేష్‌గౌడ్, రాఉలు, షాకీర్, మల్లారెడ్డి, నయిమోద్దిన్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు హర్షవర్ధన్‌రెడ్డి, నాగిరెడ్డి, మల్లికార్జున్, జహీర్, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.



చౌటకూర్‌లో దీక్ష చేస్తున్న విఆర్‌ఏల దృశ్యం



మొగుంపల్లిలో విఆర్‌ఏలకు మద్దతు పలుకుతున్న బిజెపి నాయకుల దృశ్యం



విఆర్‌ఏలకు మద్దతు ప్రకటిస్తున్న కాంగ్రెస్ నాయకులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు దృశ్యం

## రైతుల సంక్షేమానికి ప్రభుత్వ పెద్దపీట
**-ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు**

**జహీరాబాద్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** రైతులకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ తెలంగాణ రాష్ట్ర భారతదేశంలోని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. సోమవారం పట్టణంలో కొత్తగా నియామకమైన ఆత్మ కమిటి చైర్మన్, డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ నియోజకవర్గ రైతులకు ఆత్మకమిటి బాధ్యులు అందు బాటులో ఉంటూ సేవలందించాలని సూచించారు. రైతులకు తెలంగాణ ప్రభుత్వం అందచేస్తున్న రైతు భీమా, రైతు బంధు, నిరంతర విద్యుత్ సరఫరా లాంటి పథకాలు దేశంలోని మరే రాష్ట్రంలో అమలు కావడం లేదని గుర్తు చేశారు. ప్రతి క్లస్టర్‌లో రైతు వేదికను నిర్మించి రైతులుఏ సామూహికంగా కూర్చొని చర్చించుకునే అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, డిసిసి డైరెక్టర్ కిషన్‌రావు పవర్, టిఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షులుఏ సయ్యద్ మోహియోద్దిన్, జహీరాబాద్, కోహీర్, ఝరాసంగం, మొగుడంపల్లి మండలాల అధ్యక్షులు యంజి రాములు, నర్సింలు, రాచయ్యస్వామి, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఆత్మకమిటి చైర్మన్ విజయ్‌కుమార్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ రామకృష్ణరెడ్డి, గుండప్ప, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు అల్లాడి నర్సింలు, మంకాల్ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ ఆర్డీవో, తహసిల్దార్‌లపై చర్యలు తీసుకోండి
**పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సురేష్**



ప్రజావాణిలో కలెక్టర్ శరత్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు 1, ప్రభాతవార్త:** సోమవారం నాడు స్థానిక జిల్లా కలెక్టర్ ప్రజా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కమిటీ పక్షాన జహీరాబాద్ మండల గ్రామ హుగ్గేల్లి పరిధిలో ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 129-130 అక్రమంగా కబ్జాకు పాల్పడుతున్నరని, పలుమార్లు జహీరాబాద్ ఆర్డీవో, తాహసిల్దార్‌లకు వినతిపత్రాలు ఇచ్చిన, కబ్జాదారులకు అండగా ఉన్నారని వారిపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వండం జరిగింది. అనంతరం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం సురేష్ మాట్లాడుతూ హుగ్గేల్లి గ్రామపంచాయతీ పరిధిలో సర్వే నెంబర్ 129-130 లో దాదాపు 100 ఎకరాల భూమిని కొందరు కబ్జా చేసి అందులో నుండి మట్టిని అమ్ముకోవడం తెలిసి కూడా వాళ్ల మీద ఎలాంటి యాక్షన్ చర్యలు తీసుకోకుండా ఆర్డీఓ, తాహసిల్దార్ లు కబ్జాదారులకు సహకరిస్తున్నారని ఆయన ఆరోపించారు.

### కేతకీలో మొదటి శ్రావణం భక్తుల సందడి

**ఝరాసంగం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయంలో మొదటి శ్రావణ సోమవారం కావడంతో తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రాల నుండి భక్తులు ప్రత్యేక వాహనాల్లో అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఉదయం నుండే ఆలయ ప్రాంగణలో భక్తులు బారులు తీరారు. ఆలయ సిబ్బంది అందజేసిన టోకన్స్ ప్రకారం యజ్ఞ మండపంలోని ఉత్సవ విగ్రహాలకు దంపతులతో అభిషేకాలు చేయించి దర్శనం నిమిత్తం గర్భగుడిలోకి స్వామి వారికి దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.

### రైతన్నకు బీమా చెక్కుల అందజేత

**జిన్నారం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** జిన్నారం మండల కేంద్రానికి చెందిన ఎర్రవల్లి నర్సింలు, పుట్టి నర్సింలు అనే ఇద్దరు రైతులు ఇటీవల మృతి చెందారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అందించిన రైతు బీమా ద్వారా ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయం మంజూరు అయింది. సోమవారం నాడు ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మరణించిన రైతు కుటుంబాలకు రైతు బీమా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఆరుగాలం కష్టపడి దేశానికి అన్నం పెట్టె రైతన్నకు అండగా నిలవాలన్న సంబంధిత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు బీమా ప్రవేశపెట్టారని, ఈ పథకం రైతన్నకు అండగా నిలుస్తోందని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ గౌడ్, ఉప సర్పంచ్ సంజీవ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

## లింకు రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**అమీన్‌పూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** శరవేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపాలిటి ప్రజలకు పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి మరో తీపి కబురు అందించారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బీరంగూడ కమాన్ నుండి కిష్టారెడ్డిపేట రింగురోడ్డు వరకు నిర్మించిన 100ఫీట్ల రహదారికి వివిధ కాలనీల నుండి రహదారికి అనుసంధానం చేస్తూ రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం 16కోట్ల రూపాయలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి రహదారి నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. అతి త్వరలో అంతర్గత రహదారుల నిర్మాణం పూర్తి చేసి, ప్రధాన రహదారిని ప్రారంభిస్తామన్నారు. అభివృద్ధితో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, ఎంపిపి దేవానందం, జడ్‌పిటిసి సుధాకర్‌రెడ్డి, వైస్ చైర్మన్ నరసింహగౌడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, టిఆర్‌ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బహుజన సేన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా డప్పురాజు



రాజుకు నియామకపత్రం అందజేసిన దృశ్యం

**సంగారెడ్డి మున్సిపాలిటీ, ఆగస్టు 1, ప్రభాతవార్త:** బహుజనసేన రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన డప్పు రాజు నియమిస్తూ బహుజన వ్యవస్థాపక అధ్యక్షుడు కదిరే కృష్ణ నియామక పత్రం అందజేశారు. సోమవారం హైదరాబాద్‌లో బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షుడు కదిరే కృష్ణ ఆధ్వర్యంలో బహుజన సేనలో చేరారు. ఈ సందర్భంగా డప్పు రాజు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు, మహానీయుల సిద్ధంతాలు తప్పకుండా పాటిస్తామని అన్నారు. నాపై నమ్మకంతో రాష్ట్ర బహుజన సేన ఎక్జిక్యూటివ్ మెంబర్‌గా భాద్యతలు అప్పజెప్పిన కదిరే కృష్ణ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా కన్వీనర్ అనిల్, యాదగిరి, కనకరాజు తదితరులు ఉన్నారు.

## శిక్షణ కేంద్రాన్ని పరిశీలించిన మండల విద్యాధికారి

**సదాశివపేట, ఆగస్టు 1, ప్రభాతవార్త:** సదాశివపేట మండలంలోని సెయింట్ అంటోని పాఠశాలలో గత మూడు రోజులుగా సిఎమ్ఓ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని సంగారెడ్డి జిల్లా కమ్యూనిటి మొబిలైజింగ్ అధికారి వెంకటేశం సందర్శించి తొలి మెట్టు శిక్షణ కార్యక్రమానికి పలు సూచనలు చేశారు. 50మంది ఉపాధ్యాయులకు గాను 50మంది ఉపాధ్యాయులు 100శాతం హజరైయ్యారు. శిక్షణ పొందిన తరువాత ప్రతి ఉపాధ్యాయుడు తప్పనిసరిగా వార్షిక, యూనిట్ పిరియడ్ ప్లాన్ రాయాలని, విద్యార్థి కనీస సౌకర్యాలు సాధించి తరగతి సామర్థ్యాలు సాధించే విధంగా సంవత్సరమంతా కృషి చేయాలని ఆయన తెలిపారు. విద్యార్థులు అందరు 100శాతం హజరైయ్యే విధంగా ఒక్క విద్యార్థి కూడా బడి బయట ఉండకుండా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి అంజయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ రుద్రప్ప, ఆర్పీలు శ్యాంప్రసాద్, మల్లేశం, గోవిందరావు, సిఆర్‌పి రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా విజయ గణపతి స్వామి వారి విగ్రహా ప్రతిష్టాపన

**అమీన్‌పూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని ఆక్సిస్ పాపా హోమ్స్ కాలనీలో శ్రీ విజయ గణపతి స్వామి వారి విగ్రహా ప్రతిష్టాపన మహోత్సవాలు ఎంతో వైభవంగా కొనసాగుతున్నాయి. సోమవారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయనను ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శశిధర్‌రెడ్డి, మున్నా, విజయ్, నాయకులు దుద్యాల రవీందర్, రవిగౌడ్, రమేష్‌యాదవ్, రవీందర్, సత్యనారాయణ, మహేష్, ఈశ్వర్‌రెడ్డి, మల్లేష్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

### స్పెయిన్ కంపెనీ వీటెక్‌తో ఏటీఎస్ ఎల్జీ జట్టు

ఎల్జీ ఎక్విప్‌మెంట్ లిమిటెడ్ అనుబంధ సంస్థ. గ్యారేజ్ ఎక్విప్‌మెంట్ తయారీలోని ఏటీఎస్ ఎల్జీ.స్పెయిన్‌కు చెందిన వాహనాల టెస్టింగ్ ఎక్విప్‌మెంట్ కంపెనీ అయిన వీటెక్‌తో ఒప్పందం చేసుకుంది. ఈ ఒప్పందం కింద ఏటీ ఎస్ ఎల్జీ ప్రపంచస్థాయి ప్రమాణాలతో 7,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. దిగుమతులపై ఆధారపడకుండా వాహనాల టెస్టింగ్ ఎక్విప్‌మెంట్‌ను ఇక్కడే తయారు చేసి దేశీ మార్కెట్‌కు అందించనున్నట్లు సంస్థ తెలిపింది.

## గురుకుల పాఠశాలల ఆకస్మిక తనిఖీ

**జిన్నారం, ఆగస్టు 1, ప్రభాతవార్త:** జిన్నారం కేంద్రంలో బాలుర గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీపీ రవీందంర్ గౌడ్ విద్యార్థులను నాణ్యమైన ఆహారం, విద్య అందిస్తున్నారా అని అడిగి తెలుసు కున్నారు. అలాగే విద్యార్థులకు ఏమైనా ఇబ్బందులు ఉంటూ నా దృష్టికి తీసుకోవాలని విద్యార్థులకు ఎంపీపీ భరోసా ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో కాజిపల్లి మాదారం ఎంపీటీసీ భార్గవ్ యువజన కాంగ్రెస్ నాయకులు వినయ్, సాయి, సురేష్, సుధాకర్, మహేష్, వెంకటేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్ పాలన భేష్
**రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్**

**గుమ్మడిదల, ఆగస్టు 1, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్రంలోని సోమవారం రోజున రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు సమావేశానికి వెళుతూ టోల్గేట్ టీ పాయింట్ వద్ద స్థానిక టీఆర్‌ఎస్ నాయకును ఆయన కలిసి కొద్దిసేపు ముచ్చటించారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలన భేష్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటీసీ కుమార్ గౌడ్, సంతోష్‌రెడ్డి, శంకర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసి కండక్టర్ మృతి తీరని లోట్టు

**మనూర్, ఆగస్టు 1, ప్రభాతవార్త:** మండలంలోని రాణాపూర్ తండా నివాసి ఆర్టీసి కండక్టర్ రాజు అకాల మరణం తీరని లోటని యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి రాకేశ్ శెట్కార్ విచారం వ్యక్తం చేశారు. రాజు అకాల మృతి విషయం తెలుసుకున్న రాకేశ్ శెట్కార్ నారాయణఖేడ్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు సాగర్ శెట్కార్‌తో కలిసి రాణాపూర్‌లోని రాజు ఇంటికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ సందర్భంగా రాకేశ్ శెట్కార్, సాగరర్ శెట్కార్‌లు మాట్లాడుతూ రాజు కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని హామి చేశారు. కార్యక్రమంలో మనూర్ మండల కాంగ్రెష్ అధ్యక్షులు సుభాష్‌రావు పాటిల్, నాయకులు బైండ్ల నారాయణ, పండరిరావు పాటిల్, జెఎన్‌టియు రాష్ట్ర విద్యార్థి సంఘం అధ్యక్షులు చరణ్ రాయ్‌చూరు, నారాయణఖేడ్ ఎస్టీ సెల్ అధ్యక్షులు నెహ్రూ, నాయకులు రవిగౌడ్, బైండ్ల రవి, కిషన్‌గౌడ్, భూషన్న, తులసీరాం తదితరులు పాల్గొన్నారు.

## బోడపల్లిలో ఆర్టీసీ బస్సు ప్రారంభం

**మునిపల్లి, ఆగస్టు 1, ప్రభాతవార్త:** సోమవారం నాడు మునిపల్లి మండలం బోడపల్లి గ్రామంలో సర్పంచ్ బిందు రామక్రిష్ణ తో కలిసి ఆర్టీసీ బస్సును మునిపల్లి జెడ్పీటీసీ పైతర మీనాక్షీసాయికుమార్, ఎంపీపీ గౌడిగామ శైలజశివశంకర్‌లు ఆర్టీసీ బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ సహకారంతో ఆర్టీసీ అధికారులతో మాట్లాడి సర్పంచ్ విజ్ఞప్తి మేరకు బస్సును ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు, స్కూలు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, బస్సు వేళల్లో ఆటోలో వెళ్లకుంగా బస్సులోనే ప్రయాణించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ బస్సు మునిపల్లి, ఖమ్మంపల్లి ఎక్స్‌రోడ్ నుండి వయా తక్కడపల్లి, బోడపల్లి, చిన్నచెల్మెడ, ఖమ్మంపల్లి నుండి మునిపల్లి, ఖమ్మంపల్లి ఎక్స్ రోడ్ నుండి వెళ్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెరాసా రాష్ట్ర నాయకులు పైతన సాయికుమార్, శివశంకర్, ఎంపీటీసీ మంద రాజశేఖర్, నాయకులు రామకృష్ణ, ఐదులాపురం బక్కన్న, చిన్న చెల్మెడ నరేష్, బుధేరా అశోక్ గౌడ్, ఆర్టీసీ అధికారులు ప్రకాష్, వార్డు మెంబర్‌లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

**గుమ్మడిదల, ఆగస్టు 1, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం అన్నారం గ్రామంలో బోనాల ఉత్సవంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఫలహారం బండి, తొట్టెల ఊరేగింపు వేడుకల్లో పాల్గొన్న పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్ని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఒక్కరు అమ్మవారి బోనాల ఉత్సవాల్లో భక్తి శ్రద్ధలతో పాల్గొని అమ్మవారి ఆశీస్సులను పొందాలని ఆయన భక్తులకు హితవు పలికారు. కాట శ్రీనివాస్ గౌడ్‌కు ఆలయ సిబ్బంది, పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్‌రెడ్డి, గుమ్మడిదల మండల అధ్యక్షుడు మద్ది వీరారెడ్డి, జిన్నారం ఎంపీపీ రవీందర్ గౌడ్, వైసన ఎంపీపీ గంగు రమేష్, జిన్నారం మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, ప్రతాప్‌రెడ్డి, ఉప సర్పంచ్ మరళి, పెంటరెడ్డి, జయశంకర్ గౌడ్, క్రిష్ణ, నర్సింగ్ రావు, మైపాల్‌రెడ్డి, శంకర్ పాల్గొన్నారు.